

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 3 | జూన్ | 2025 | పేజీలు : 23


## తెలంగాణ సమగ్రాభివృద్ధే

# ప్రభుత్వ సంకల్పం

తెలంగాణ రైజింగ్ - 2047 లక్ష్యాలకు అధిక ప్రాధాన్యత

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

అంగరంగవైభవంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జనగామ అర్బన్, జూన్ 02, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పమని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు మిగతా 2లో..




## అభివృద్ధిలో పరుగులు తీస్తున్న

# ములుగు జిల్లా

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మిస్ వరల్డ్ సుందరీమనులను ఆకట్టుకున్న రామప్ప శిల్పాలు

12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 2 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నదని, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న అధికారుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మిగతా 2లో..

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

రికార్డు స్థాయిలో జిల్లాలో ధాన్యం సేకరణ

కుంభమేళాను తలపించిన సరస్వతి పుష్కరాలు

అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

జిల్లా కేంద్రంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 02 మేజర్ న్యూస్: అభివృద్ధి సంక్షేమంలో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ఆయన అమర వీరులకు మిగతా 4లో..

## తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న

# ప్రజా ప్రభుత్వం

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశపెడుతున్నాం

స్వేచ్ఛ, సమానత్వం సంక్షేమం ,అభివృద్ధితో విరాజిల్లుతున్న ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం

అటవీ ,పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 02, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారంహనుమకొండ జిల్లా మిగతా 5లో..

## అభివృద్ధి, సంక్షేమానికి

# సమ ప్రాధాన్యత

ప్రజా శ్రేయస్సే ప్రథమ కర్తవ్యంగా అవిశ్రాంతంగా పని చేస్తున్నాం

మేము పాలకులం కాదు... సేవకులమని అదే మాటకు కట్టుబడి ఉన్నాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్, జూన్ 02, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లలో విధ్వంసమైన ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుకుంటూ అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను క్రమక్రమంగాఅమలు చేసుకుంటూ ముం దుకు సాగుతున్నామని రెవెన్యూ, సమాచార, పౌర సంబం ధాల, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అన్ని సామాజిక వర్గానికి అభివృద్ధి పథకాలు

ప్రభుత్వ విప్, శాసనసభ్యులు రామచంద్రనాయక్




మరిపెడ,జూన్ 02,మేజర్ న్యూస్(సూర్య):దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మిగతా 2లో..

# గంగారం గ్రామంలో ఘోర ప్రమాదం

ఇంటి ముందు కూర్చున్న వారిపై దూసుకొచ్చిన కారు

ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం



7లో..

# అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ములుగు జిల్లా




మొదటి పేజీ తరువాయి..

వివరించారు. సోమవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగడి మైదానంలో జరిగిన కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం పోలీసు వందనము స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ప్రజలను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ పేదల సంక్షేమం, సమగ్ర పాలసీ ల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్ లక్ష్యాలను సాధించడానికి తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ పేరుతో ముందుకు సాగుతున్నదని, ఈ డివిజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు తెలంగాణకు భగవద్గీతగా మారి తెలంగాణ రాష్ట్ర రూపు రేఖలు మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో పలు పథకాలను అందచేయడం జరుగుతుందని, దీంతో పాటు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. అంతేకాకుండా ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలని లక్ష్యంతో 500 రూపాయలకే వంట గ్యాస్ అందచేయడం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతున్నదని అన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారి పిల్లలకు బాలామృతం అందజేయడం జరుగుతుందని, గతంలో వికలాంగులను గుర్తించడం కోసం ఏడు రకాల వైఫల్యాలు మాత్రమే సదరం క్యాంపుల్లో గుర్తించగా నేడు 21 రకాల వైకల్యాలను గుర్తించి గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం ద్వారా పేదలకు ఒక లక్ష 116 రూపాయలు అందించడం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పేదలకు పని దినాలు కల్పించడం, రైతు రుణమాఫీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ నెల ఒకటో తేదీ నుండి ఆగస్టు వరకు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఒక సంవత్సరంలోనే రాష్ట్రంలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యాభ్యాసం చేయడానికి యంగ్ ఇండియా సమీకృత నిర్మించడం జరుగుతున్నదని, నిరుపేదలకు సొంతింటి కల నిజం చేయాలన్న ఉద్దేశంతో 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నదని, గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించడం కోసం ఇందిరా సౌర గిరిజల వికాసం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ప్రపంచ సుందరీమణుల పోటీలను రాష్ట్రంలో నిర్వహించి విజయం సాధించడంతో పాటు 33 దేశాల సుందరిమణులు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించి ఫిదా అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూ భారతి చట్టం తెచ్చి రైతులకు ఇబ్బందులు



కలగకుండా పట్టాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో నూతనంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం వైద్యశాలల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. గిరిజన అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రహదారులు భవనాల శాఖ ద్వారా పలు రకాల భవనాలను నిర్మించడంతో పాటు లింక్ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామని, నూతన కలెక్టర్ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అటవీ శాఖ ద్వారా జిల్లాలో బ్లాక్ బెర్రీ ఐలాండ్, అరణ్య క్యాంప్, లక్నవరం జంగిల్ క్యాంప్, ట్రెక్కింగ్ మార్గాలు, బోగత జలపాతం, రాక్షస గుహలతో పాటు పలు పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేసి దేశ, విదేశాలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, రానున్న రోజులలో జిల్లా అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి..

మైదానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభ వంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందుకు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి ని వివరించారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, శ్రీ పాల్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కెఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డిసిపి అంకిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, గ్రంథాలయ ఛైర్మన్ మారుజోడు రాంబాబులతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యా పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు.తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా అధిక ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ లతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామన్నారు. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదల ఆత్మగౌరవంతో జీవించేందుకు అండగా నిలుస్తోందని వెల్లడించారు.అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.





తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి. వేడుకల సందర్భంగా మే 31వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగం షాట్ పుట్ లో ఎం. తిరుమల, మ్యూజికల్ చైర్ లో రమ్య, లెమన్ అండ్ స్పూన్ లో శ్రీదేవి, టగ్ ఆఫ్ వార్ లో సరళ, బృందం గెలుపొందారు. అదే విధంగా పురుషుల విభాగం షాట్ పుట్ లో బి. నాగరాజు, బ్యాడ్మింటన్ లో బి. సాయి కుమార్ బి. కరుణాకర్, టగ్ ఆఫ్ వార్ లో పోలీసు శాఖ, (క్రికెట్)లో పోలీసు శాఖ గెలిచారు. వీరందరికీ మెడల్స్ తో పాటు కప్పులను అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 30 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు.అలాగే సీఎం కప్ – 2024లో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి వెళ్లి అక్కడ చక్కటి ప్రతిభ కనబరిచి, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్లను సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుకరించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి పలువురు రైతులకు విత్తనాల సంచులను అందజేశారు. అదే విధంగా జిల్లాలో గల 707 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 60 కోట్ల 90 లక్షల చెక్కును మహిళలకు అందించారు. పలు శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని, వారిని ఎంతగానో అభినందించారు. జిల్లాకు నూతనంగా కేటాయించిన అగ్నిమాపక యంత్రాన్ని ముఖ్య అతిథి ఆరంభించి, తానే స్వయంగా బండిని నడిపించారు. జిల్లా చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, తహసీల్దార్లు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ

### కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా

### ఇంచార్జి జాడి రాంబాబు

కన్నాయిగూడెం, జూన్ 02(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడుతూ అన్ని రంగల్లో తెలం





గాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యం డి. అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం భూ-భారతి చట్టం, విద్యార్థుల కోసం ఇటీవలే నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల నిధులతో



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని వారు అన్నారు.సుమారు 55,000 ప్రభుత్వ ఉద్యోగాలు, యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేంట కృషి చేస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా మన ములుగు నియోజకవర్గనికి సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా చూస్తున్నారని, మండల ప్రజల గౌరవం పెంచే విధంగా 24/7 కష్టపడి పని చేస్తున్నామని, కన్నాయిగూడెం మండలాన్ని ఒక మోడల్ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు. ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని వారు కోరూతు మరొక మరొకసారి మండల ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనగాం సమ్మక్క, మరియు మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ తో పాటు,జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు,అన్ని సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవానికి హాజరైన బిజెపి నాయకులు



ఏటూరునాగారం. జూన్ 2మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గోగు పెల్లి గ్రామంలో బీరప్ప కామరతి మరియు బీరప్ప అక్క మహంకాళి విగ్రహ ప్రతిష్ట 28-05-2025 నాడు ప్రతిష్టించడం జరిగినది. సోమవారం రోజున బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ మహోత్సవానికి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం రాష్ట్ర గిరిజన మహిళ ప్రధాన కార్యదర్శి గుగు లోతు స్వరూప రాష్ట దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి రామరాజు జిల్లా ఉపాధ్యక్షులు జింకుల కృష్ణకర్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యం ఏటూరు నాగారం మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి మండల ప్రధాన కార్యదర్శులు కర్ణ సంపత్ కందడి ఎలేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్ సీనియర్ నాయకులు బెల్లం నరసయ్య మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి, కిసాన్ మూర్చమండల అధ్యక్షులు ఎలుక పెల్లి శ్రీను, మండల నాయకులు దుర్గం దుర్గారావు, బోడరాజు తోయంబద్రి,కుమ్మరి సత్యం,జనగాం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇచ్చిన ప్రజా ప్రభుత్వం

### ఇంటి కలల సాధ్యం ఇందిరమ్మ రాజ్యంలోని సాధ్యం

### ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

### పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఇవ్వని ఘనత గత పాలకులది

### లబ్ధిదారులకు ఇందిమ్మ ఇళ్ల మంజూరు పత్రల పంపిణీ

### చేసిన జిల్లా, మండల నాయకులు

చెన్నారావుపేట, జూన్ 2, మేజర్ న్యూస్ సూర్య :పేద ప్రజల జీవితంలో నేడు అసలైన పండుగ వాతావరణం కనిపిస్తుందని, ఇంటి కలలో సాద్యం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అయిందని మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండల పరిధిలో ని 30 గ్రామ పంచాయతీలకు 500 ఇండ్లను మంజూరు చేసిన క్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, తప్పెట రమేష్ లతో కలిసి లబ్ధిదారులకు నిర్మాణం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలను అడ్డంగా దోచుకున్న కేటీఆర్ కుటుంబం అమెరికాలోనే గాక, ఇతర దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని, దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నట్లు కేటీఆర్ అండ్ కో వ్యవహరించిందని విమర్శించారు.నాడు సాఫ్ట్ వేర్ జీతగాడు నేడు అమెరికాలో కోట్ల విలువచేసే వెయ్యి ఎకరాల ఎస్టేట్ ఎక్కడి



నుంచి వచ్చిందని మండిపడ్డారు.పదేళ్లలో పరిపాలించిన పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పట్లో ఎన్నికలు లేవు కానీ మీ సంక్షేమంపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టి సారించామన్నారు. ఎమ్మెల్యే గెలిచిన మరుసాటి రోజు నుంచే ప్రజల్లో ఉంటున్నారని అన్నారు. అర్హులకు మాత్రమే ఇల్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి డబ్బులు ఇచ్చినా సహించేది లేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే ప్రజా ప్రభుత్వం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకాంక్ష అన్నారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలవలలో పడవద్దు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో అర్హులకు కొన్నిచోట్ల ఎంపిక కాలేదని, అర్హత ఉండి పేరు రాని వారికోసం ప్రత్యేకంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. అంతకుముందు




ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నరసయ్య, మాజీ ఎంపీపీ కేతుడి వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్య గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ఓపిక శ్రావణ్ కుమార్, మహిళా జిల్లా కార్యదర్శి తూటిపావనీ, మండల మహిళా అధ్యక్షురాలు బండి, మాజీ ఎంపిటిసి రమాబాయి మైబు సింగ్ రాథోడ్,మాజీ సర్పంచ్ బద్రి నాయక్, మండల కిషన్ సేల్ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం



మొదటి పేజీ తరువాయి..

ఘన నివాళులర్పించారు. అనతరం ఐడిఓసి కార్యాలయానికి చేరుకుని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల ద్వారా అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ. కార్యక్రమాలను వివరించారు.మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల 384 సంఘాలకు 255 కోట్ల 82 లక్షలు బ్యాంకు లింకేజి రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3 వేల 98 సంఘాలకు 256 కోట్ల మంజూరు చేశాం. 6 వేల 255 సంఘాలకు 10 కోట్ల 53 లక్షలు వడ్డీలేని రుణాలు మంజూరు చేశామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం≢ అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకంతో ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆయన అన్నారు సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేట్టామని, మహిళల పేరునే ఇండ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు 5 వేల 233 ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తోందని, పేదోడి రాజ్యం రావాలని, ప్రజా ప్రభుత్వం కావాలన్న ప్రజాభీష్టం మేరకు రైతుభరోసా అమలు చేయడానికి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయాలు తీసుకోవాలని భావించిన ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేపెట్టినట్లు తెలిపారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలు టాస్క్ ఫోర్సు టీమ్ లు ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. మరణించిన రైతన్నల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుందని.గత రెండు సంవత్సరాల కంటే ఈ యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతోందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి 2,320, సాధారణ రకానికి 2,300 మద్దతు ధరను



ప్రకటించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ధరణి భూతంతో ప్రజలు ఎన్నో కష్టాలను అనుభవించారని, ధరణి లోపాలను సరిచేసేందుకు తెచ్చిన భూ మాత చట్టంపై సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి దేశవ్యాప్తంగా అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని తెచ్చి శాసనసభ ఆమోదం ద్వారా చట్టాన్ని తెచ్చామని అన్నారు.జిల్లాలో మొత్తం లక్షా 25 వేల 589 కార్డులు ద్వారా 3 లక్షల 65 వేల 10 మంది కుటుంబ సభ్యులకు 2 వేల 365 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేశామని తెలిపారు. 9 వేల 355 అంత్యోదయ కార్డుదారులకు ప్రతి నెలా 35 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నామని, అదే విధంగా 36 అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నామని, జిల్లాలోని 62 సంక్షేమ వసతి గృహాలకు, 479 పాఠశాలల



విద్యార్థులకు, 644 అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి నెలా 1694 క్వింటాళ్ల ఫోర్టిఫైడ్ సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నామని, నిరంతరాయ విద్యుత్తు ఇస్తున్నామని, జిల్లాలో 46 వేల 36 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రెండు వందల లోపు విద్యుత్ వినియోగించుకున్న 55 వేల మంది వినియోగదారులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామన్నారు. మే 15 నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు కుంభమేళాను తలపించాయని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని, అశేష భక్తజనంతో కాళేశ్వరం జనసంద్రంగా మారిందని దాదాపు 30 లక్షల మందికి పైగా భక్తులు పుష్కరా స్నానాలు ఆచరించి సరస్వతి మాతా ఆశీస్సులు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నేతృత్వంలో జిల్లా యంత్రాంగం 12 రోజులపాటు అలుపెరగని నిర్విరామ సేవలు అందించిన యంత్రాంగం భక్తుల మన్ననలు పొందారని, జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో, సరస్వతి పుష్కరాల్లో విస్తృత ప్రచారం చేశారని ప్రత్యేకంగా పాత్రికేయుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగారాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు.అనతరం రైతులకుమేలు రకం విత్తనాలు. పంపిణీ చేశారు. తదుపరి పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన తెలంగాణ ఉద్యమ గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డిఓ రవి, ఏఎస్పి నవీన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## చల్లా కానుక అందజేసిన కార్పొరేటర్



గీసుగొండ జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ కి చెందిన చెలుమల్ల లావణ్య-రఘుపతి ల కూతురు చిరంజీవి సమంతల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

### అర్హులకు ఇవ్వాలని బిఆర్ ఎస్ నాయకుల డిమాండ్

మంగపేట, జూన్ 01, సూర్య(మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం ఇళ్ల పంపిణీ చేపట్టింది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామంలో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేశారని బిఆర్ ఎస్ పార్టీ ఆ గ్రామకమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రూప్ సింగ్ కి ఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. అర్హత గల వారికి ఇవ్వకుండా అనర్హులకు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. వెంటనే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

**-ఇల్లు మంజూరు చేయాలి**

నిరుపేద కుటుంబంకి చెందిన తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ములుగు జిల్లా మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంకి చెందిన నాగుల రవి, సమ్మక్క దంపతులు ప్రభుత్వాన్ని కోరారు. అర్హత లేని



వారికి ఇచ్చి తమకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న

# ప్రజా ప్రభుత్వం







మొదటి పేజీ తరువాయి..

కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన విజయమన్నారు.తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నం ను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న మెరుగుపరుస్తుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం కవులు కళాకారులు ఉద్యమకారులను గౌరవించుకుంటూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వాన్నిదని మంత్రి సురేఖ తెలిపారు. అనంతరం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు మంత్రి కొండా సురేఖ ఘనంగా నివాళులు అర్పించారు. వేడుకల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి..

ఆయన మరిపెడ మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు పంపిణీ, పదో తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు సన్మానం చేశారు.అనంతరం నాణ్యమైన విత్తనాల పంపిణీ చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పేదవాడి సొంతింటి కల సహకారం చేయడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఉండేవి అని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుత మన ప్రభుత్వం నూతన రెవిన్యూ ఆర్ఓఆర్ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని దాని ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయమైన ఏగమైన భూ సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను స్వీకరించడం జరిగిందన్నారు.జూన్ 3 నుండి 20 వరకు పూర్తిస్థాయిలో గ్రామ రెవిన్యూ సభలు నిర్వహించి ప్రజల యొక్క భూ సమస్యల వివరాలను స్వీకరించి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందన్నారు.మహిళ లక్ష్మీ పథకం ద్వారా మహిళకు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందన్నారు. మహిళలు అమ్మగారింటికి వెళ్లాలన్న అమ్మోరు తల్లి దర్శనం కోసం వెళ్లాలన్న వారికి ఆర్టీసీ బస్సు ఉపయోగపడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువత సన్మార్గంలో





నడవడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉద్యోగార్థులను 20వేల సంస్థలను 10 లక్షల వృత్తి నైపుణ్య కోర్సులను నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిర సౌర గిరిజన వికాసం, సన్న బియ్యం,రైతు బీమా, రైతు పంట రుణమాఫీ,రైతు భరోసా,మహాలక్ష్మి, మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డు మంజూరు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానించారు.ఇందిరమ్మ మోడల్ ఇల్లును సందర్శించారు,మరిపెడ మున్సిపల్ రూరల్ పరిధిలోని అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహబూబాబాద్ జిల్లా 10వ తరగతి పరీక్షలో మొదటి స్థానంలో వచ్చినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛత పారిశుధ్యం పై సభకు వచ్చిన వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అన్ని సామాజిక వర్గానికి అభివృద్ధి పథకాలు అందిస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గానికి అభివృద్ధి పథకాలు అందిస్తూ అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ అన్నారు. గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మన చేతిలో పెట్టిందని గుర్తు చేశారు. రైతులను ఆదుకునేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని వరి కోతలు మొదలు కాకముందే ఐకెపి సెంటర్లు ప్రారంభించి కొనుగోలు చేశామన్నారు. కొనుగోలు చేసిన 42 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేశామని అన్నారు.గత పది సంవత్సరాల కాలంలో పేద



ప్రజలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు వేసి ప్రజలను ఇబ్బంది పెట్టారని వాపోయారు.ఇది పేదల ప్రభుత్వమని పేదల గురించి ఆలోచించేది,ఏ కార్యక్రమం అయినా పేదవారి కోసమే చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న పథకాలు అమలు ప్రతి ఒక్కటి ప్రజలకు చేకూర్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ కె.వీరబ్రహ్మాచారి,రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మరిపెడ తహశీల్దార్ కృష్ణవేణి,ఎంపీడీవో విజయ, వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్, డీఈవో రవీందర్ రెడ్డి,ఎంఈఓ అనితా దేవి, మరిపెడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి

**అర్హులకు అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇండ్లు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనగాల, ఇతర అధికారులు**





పరకాల, జూన్ 02, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు సొంత నివాసాలను కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకు వచ్చిందని, ఈ పథకం కింద ఎంపికైన అర్హులైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుగుతున్నాయ న్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అవతరణ వేడుకలు నిర్వహించుకుంటున్నా మని పేర్కొన్నారు. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో 360 మంది అమరులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తున్నారని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల 21 వేల కోట్లను రుణమాఫీ చేసిందన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశం విస్తుపోతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పేదల కుటుంబాల్లో సంతోషం నెలకొందన్నారు. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత రేషన్ కార్డులను ఇస్తున్నామని. వృద్ధాప్య పింఛన్లు కూడా త్వరలో ప్రారంభించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు 3500 నియోజకవర్గానికి వస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులందరికీ అంచెలంచలుగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. ఐదేళ్లలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్జిదారులు ప్రభుత్వ నిబంధనలు మేరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు అప్పులు చేసుకోవద్దని, అప్పులతో ఇబ్బందులు పడొద్దన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు 1800 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు 15 రోజుల్లో ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మండల సమైక్యాల ద్వారా లక్ష రూపాయల అప్పు గా తీసుకువచ్చునని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకుంటే అంత లాభం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వనవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగినా తనకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యా మాట్లాడుతూ 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశానికి దిక్సూచి లాగా తెలంగాణ రాష్ట్రం నిలిచే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యా మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు స్టాల్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం బాగుందన్నారు.ప్రతి నియోజకవర్గంలో 3500 మొదటి విడతలో మంజూరు అయ్యాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాల్ని త్వరగా ప్రారంభించి నిర్మాణం పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణం, ఎంత విస్తీర్ణంలో నిర్మించాలనే వివరాలు పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్నాయని, అధికారుల సాయం తీసుకుని త్వరలో ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లయితే దశలవారీగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తామన్నారు. ప్రభుత్వం తరపునుండి ఉచితంగా ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 1841మహిళా సంఘాల సభ్యులకు రూ. 5.16కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను, 1511 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంబంధించిన రూ. 153 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే,ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు మంజూరు పత్రాలను అందుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

నర్సింహుల పేట జూన్ 2 సూర్యా మేజర్ న్యూస్. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ. సోమవారం మండలంలోని పోలీస్ స్టేషన్లో హౌస్ ఆఫీసర్ మాలోత్ సురేష్ జెండా ఆవిష్కరణ చేయగా, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమేష్ బాబు జెండా ఎగరవేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సంపేట రాము గౌడ్ జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య





జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, కృష్ణ, బాలాజీ పోలీస్ సిబ్బంది మరియు డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ నాయక్, ఆర్ ఐ అఖిల్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ సంజీవరెడ్డి,టీసీలు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన

### రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్

### అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 2,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వ





విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విప్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ



పంపిణీ చేశారు.అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# గంగారం గ్రామంలో ఘోర ప్రమాదం

### ఇంటి ముందు కూర్చున్న వారిపై దూసుకొచ్చిన కారు

### ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎంపీ వంశీకృష్ణ

కాటారం, జూన్ 02, మేజర్ సూర్య న్యూస్: ఇంటి ముందు కూర్చుని సరదాగా మాట్లాడుకుంటున్నా వారిపైకి ఒక కారు దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా. మరొకరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషాదకరమైన ఘటన భూపాల్ పల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామంలో జరిగింది. ఈ ప్రమాదానికి కారణం పీకలదాకా మద్యం సేవించి కారు నడిపించడం అని స్థానికులు ఆరోపిస్తున్నారు..? మరణం ఎటు నుంచి దూసుకొస్తుందో ఎవరు చెప్పలేరు. చెప్పడం కూడా చాలా కష్టం. రోడ్డుపై వెళ్తున్న, ఇంట్లో కూర్చున్న... మృత్యువు రాకను ఎవరు అడ్డుకోలేరని చెప్పిన మాట అక్షరాల నిజమై అనిపిస్తున్న ఈ ఘటన చూస్తుంటే. వల్లపాటికి వాళ్లు



ప్రశాంతంగా ఇంటి ముందు కూర్చొని సరదాగా కబుర్లు చెప్పుకుంటూ ఉండగా... ఒక్కసారిగా కారు రూపంలో మృత్యువై దూసుకొచ్చింది. ఇద్దరిని తనతో పాటు తీసుకపోగా... మరొకరి మాత్రం ఊపిరితో కొట్టుమిట్టాడు తున్నారు. ఈ విషాదకరమైన ఘటన భూపాల్ పల్లి జిల్లా కాటారం మండలం గంగార గ్రామంలో చోటుచేసుకుంది. వేసవికాలం కావటంతో మధ్యాహ్నం



ఉక్కపోత భరించలేక... సరదాగా బయట కూర్చుని మాట్లాడుకోవడం వల్లకు అలవాటు కాగా... రోజులాగే ఈరోజు కూడా ఇంటి ముందు కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇంతలో ఒక కారు డ్రైవర్ తాగిన మైకంలో... అతివేగంగా పోనిచ్చాడు. ఆ పోనీ పటం రోడ్డుపై పోనివ్వకుండా... రోడ్డు బయట కూర్చుని మాట్లాడుకుంటున్న వారిపై కి దూసుకొచ్చాడు.. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది వివరాలు వెళ్తే గంగారం గ్రామానికి చెందిన మారుపాక మధునమ్మ (80) నీలాల బానయ్య (65) మల్లయ్య, దానియేలు ఇంటి ముందు ఆవరణ



రహదారి పక్కన కూర్చుని ఉన్నారు. కాలేశ్వరం వెళ్లి దామరకుంట వైపు నుంచి వస్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లి ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మధునమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలై న బాలయ్య, మధునయ్యను భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలో బాలయ్య మృతి చెందారు. మల్లయ్య పరిస్థితి విషమంగా ఉంది. కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

కాటారం మండలం గంగారం గ్రామం ఎస్ స్సి కాలనిలో జరిగిన ప్రమాదం వార్త తెలిసిన వెంటనే చెన్నూరు లో ఉన్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగి గంట అవుతున్న పోలీసులు స్పందించకపోవడంతో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ స్థానికులు పోలీసులకు సమాచారాన్ని చేరవేసినప్పటికీ స్పందించడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో పోలీసులు చెలగాటం ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. తాగిన మైకంలో రాష్ డ్రైవింగ్ పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని పోలీసులను నిలదీశారు. డెడ్ బాడీలను పరిశీలించారు తీవ్ర గాయాల పాలైన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలి

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు**

**తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులది కీలక పాత్ర**

**మంత్రి ధనసరి సీతక్క**








ములుగు, సూర్యప్రతినిధి జూన్ 2 (మేజర్ న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో రాష్ట్రంలోని పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని, సబ్బండ వర్గాల వారి ఉద్యమాన్ని గ్రహించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలని, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇవ్వని హామీలను అమలు చేస్తున్నదని, సంక్షేమ ఫలాలను అందించడానికి ఆరూలను గుర్తించడం జరుగుతున్నదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిజమైన అర్హులకు ఇల్లు కేటాయించడం జరిగిందని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన వారి పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదని, ఈ విషయం ఈనెల 5న జరగనున్న మంత్రి మండలి వర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్ ను ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటికే 35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 100 కోట్ల రూపాయలతో శాశ్వత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆరు కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు జంక్షన్ లలో సింబల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు కోట్ల రూపాయలతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయలతో ఏటూరు నాగారం మండలకేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల వద్దకు తరలించడానికి చొరవ చూపి కాలేజీ స్థలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ కు సూచించారు.

**రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలోని రైతులు లైసెన్స్ కలిగిన విత్తన దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేయగానే రసీదు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో విత్తనాలు అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, లూజుగా విత్తనాలు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దీనిపై సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తున్నామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మొదటి దశలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ పరిధిలో మరో 15 వందల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోతు రవిచందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్ పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

రాయపర్తి,జూన్ 2(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను లెక్కచేయ కుండా ఆత్మ బలిదానాలు చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టడంతోనే ఈరోజు మనం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జరుగుతున్న వేడుకలలో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం కార్యకర్తలతో కలిసి సీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మ రు వలేనివి అని అన్నారు.. .అమరుల త్యాగాల పలితంగానే తెలం గాణ రాష్ట్రం ఏర్పడి నేడు స్వరాష్ట్ర ఫలాలు పొందుతు న్నమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నే అమర వీరుల ఆశయాలు నెరవేరుతాయని,గత ప్రభుత్వం అమరవీ రుల త్యాగాలను విస్మరించింద ని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయాలు ఉట్టిపడే లా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని అన్నారు.నాడు ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ తెలంగా ణ రాష్ట్ర కలను సహకారం చేస్తే పార్టీ కీ నష్టం కలుగుతుందని తెలిసిన కూడా తెలంగాణ ప్రజలందరి ఆకాం క్షకు తొలి ప్రాధాన్యతనీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళలనూ సహ కారం చేసిందని తెలిపారు.అమరవీరుల ఆశయాలనూ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్,భూక్యా సమ్మయ్య,కుందూరు గోపాల్ రెడ్డి,నంగునూరి అశోక్,రెంటాల గోవర్దన్, రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి చిర్ర మల్లయ్య,ఎండీ ఆఫ్రాజ్,గుగులోత్ శ్రీనివాస్, ఉల్లెంగుల యాదగిరి,మచ్చ నిలయ్య,భగవాన్ ,ముద్రబోయిన వెంకటేశ్వర్లు,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ నయీమ్,ఎండీ ఉస్మాన్, కాంచనపల్లి వణిజరాణి ఐరెడ్డి ఎల్లా రెడ్డి,గారే బిక్షపతి,మచ్చ రమేష్,ఎండీ మహమూద్,తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి


**ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్**



టేకుమట్ల జూన్ 02 మేజర్ న్యూస్ సూర్య :తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి అని, ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ ప్రధాన కార్యదర్శి బోన్ల.సతీష. తో.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర పాలకుల ఆధిపత్యంలో అణగదొక్కబడిన తెలంగాణను, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో నాడు కెసిఆర్ ఉద్యమకారులు చైతన్యం నింపి, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, సకల జనులను ఏకం చేసి కేంద్రంతో కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని, సాధించిన రాష్ట్రాన్ని అనధికాలంలోనే అభివృద్ధి చేసి భారతదేశంలో అగ్ర గ్రామీణ నిలిపాడని ఆయన అన్నారు. 10 సంవత్సరాల తర్వాత అబద్ధాల హామీలతో మోసపోయిన తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతూ, మనోవేదనతో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమకారులకు ఎన్ని కష్టాలు ఎదురైనా మరో ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ పార్టీ పరిపాలించేందుకు ఉద్యమకారులు అంతా ముందు వరుసలో ఉంటారన్నారు. మళ్లీ అధికారంలోకి రాబోయేది తెలంగాణ ఉద్యమ పార్టీయేనని తెలంగాణ ప్రజలకు మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు కుమారస్వామి, సీనియర్ నాయకులు ఉద్యమకారుడు కట్ల శ్రీను, నూనేటి రాజు, బోండ్ల ప్రభాకర్, మాదారం కుమారస్వామి, బందెల శ్రావణ్, ఇండ్ల రాజు, జక్కుల కిరణ్, అభిరాజ్, నిరంజన్ పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



స్టేషన్ ఘనపూర్, జూన్02,మేజర్ న్యూస్(సూర్య):పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం విశ్వనాథపురం గ్రామం లో సోమవారం వెలుగులోకి వచ్చింది .మృతుని బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుర్రపు ఎల్లయ్య(54) అనే వ్యక్తి మే 31 న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో తన ఇంటివద్ద బర్రెను విప్పడానికి వెళ్తుండగా పాము కాటువేసింది. వెంటనే బంధువులు ఎల్లయ్యను స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు యాంటీవీనం ఇంజక్షన్ వేసి మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తీసుకువెళ్లాలని సూచించారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఆటోలోఎంజీఎం కు తీసుకెళ్తుండగా బాధితుడు మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి ముగ్గురు పిల్లలు, భార్య స్వరూప ఉన్నారు.

## ఆంధ్ర ప్రభ విలేకరిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట, జూన్ 2, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలో ని అక్కల్ చెడ గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరిగా సేవలందిస్తు వీధి నిర్వహణలో భాగంగా అకస్మాత్తుగా గుండెపోటు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ బోనగిరి సారయ్య బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు ముత్యం భద్రయ్య బాధవత్ బాలు నాయక్ పూల్ సింగ్ ఆకుల అశోక్ బోనగిరి నర్సయ్య తేజవత్ భద్రు ఒంటరి అశోక్ కరెడ్ల శివ షేక్ ఫయాజ్ బాధవత్ సురేష్ ఇస్లావత్ సేవియ నాయక్ లావుడ్యా నవీన్ పడిదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ బెటాలియన్ కమాండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం



గోవిందరావుపేట, జూన్ 2 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో గల 5వ బెటాలియన్ లో నూతన కమాండెంట్ గా సుబ్రమణ్యం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ కమాండెంట్ గా బాధ్యత నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం సోమవారం పదోన్నతి పై కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టారు.



## గోల్ బోడ్కా తండ నూతన గ్రామపంచాయతీ ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరణ

### మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో యాకన్న



నర్సింహులపేట జూన్ 2 సూర్య మేజర్ న్యూస్: గోల్ బోడ్కా తండ నూతన గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో యాకన్న. సోమవారం మండలంలోని గోల్ బోడ్క తండా నూతన గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో యాకన్న. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాదావత్ సరోజ కిషన్ నాయక్, పంచాయితీ కార్యదర్శి వెంకన్న, లూనావత్ సురేష్, బాదావత్ వెంకన్న, లూనావత్ కోటేష్, భూక్య వీరన్న తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



వాజేడు జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక మామిడి చెట్టు సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఆవిర్భావ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ బాబు జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**టిఆర్ఎస్ ఆధ్వర్యంలో**

భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియ జేశారు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## 5వ బెటాలియన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### బెటాలియన్ నూతన కమాండెంట్ గా బాధ్యతలు తీసుకున్న కె. సుబ్రహ్మణ్యం



గోవిందరావుపేట, జూన్ 2 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చల్వాయి 5వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూతన కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం గౌరవ వందనం అందుకొని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ సాధన కోసం అమరులైన ఎంతోమంది వీరులను స్మరించుకున్నారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ అని ఎంతోమంది త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం అని, పోలీసు వ్యవస్థ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తూ ముందంజలో ఉంటుందని అన్నారు. బెటాలియన్ పోలీస్ వ్యవస్థ లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకి వారి సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేసి వారి సేవను కొని ఆడారు, అనంతరం సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేశారు. కాగా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజే కె.సుబ్రహ్మణ్యం అడిషనల్ కమాండెంట్ నుండి బెటాలియన్ కమాండెంట్ గా పదోన్నతి పొందడం తనకు చాలా ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో రెట్టింపు ఉత్సాహంతో తనకు అందించిన కర్తవ్యాన్ని నెరవేరుస్తారని అన్నారు.

## అరవింద్ కు అండగా ఉంటాం

### తండ్రి ఆస్తి కుమారుడికి ఇవ్వాల్సిందే

### ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ - నమిండ్ల చిన్నస్వామి



గీసుగొండ జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య): తండ్రికి చెందిన ఆస్తి వాటా కోసం తనయుడు చేస్తున్న పోరాటం 8వ రోజుకు చేరింది.ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మిట్టపల్లి అరవింద్ తండ్రి శ్రీనివాస్ 2007లో మరణించాడు.కాగా తన తండ్రికి చెందిన ఆస్తి ఇవ్వడానికి చిన్నన్న ,పెద్ద నాన్న అడ్డుపడుతున్నారన్నారు.ఇదే విషయమై గతంలో పంచాయితీ జరుగగా ఆస్తి ఇస్తామని చెప్పి,ఇప్పుడు ఆస్తి లేదని మాట మార్చుతున్నట్లు పేర్కొన్నారు. జు.కాగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నమిండ్ల చిన్నస్వామి అరవింద్ చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవింద్ తండ్రికి చెందిన ఆస్తిని అతని కుమారుడికి ఇచ్చే వరకు దళిత సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు .కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమవరం సౌజన్య మాట్లాడుతూ అరవింద్ కు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**ఊరూరా ఎగిరిన జాతీయ జెండా**

**ఎక్కడ చూసినా పరవశించిన భక్తి**

**అమరవీరులకు అర్పించిన ఘన నివాళి**





చెన్నారావుపేట , జూన్ 2, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఊరూరా జాతీయ జెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారిని స్మరించుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో శ్రీవాణి , మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో ఫణికుమార్ అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. దీంతో వారు ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజేష్ రెడ్డి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సరోజ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ముందు మాజీ అధ్యక్షుడు బల్నె వెంకన్న, చెన్నారావుపేట, అమీనాబాద్ సహకార సంఘం సొసైటీ భవనంలో పిఎసిఎస్ చైర్మన్ చింతకింది వంశీ,మురహరి రవి,జాతీయ జెండా ఎగురవేశారు. ఈ వేడుకలు పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘ నాయకులు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, యువజన సంఘ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రాష్ట్రావిర్భావ దినోత్సవ వేడుకలు



స్టేషన్ ఘనపూర్,జూన్ 02,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే డిఎల్పీఓ కార్యాలయంలో డీఎల్పీఓ వెంకట్ రెడ్డి,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయశ్రీ, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ భీమ్ శర్మ ,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ రంజిత్ రాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు చింత ఎల్లయ్య, తోట సత్యం, ఉమ్లానాయక్,సీఈవో ముగ్దుమ్ అలీ, ఆర్ ఐ శ్రీకాంత్,సతీష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



### ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు
### తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ శ్వేత
### పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎన్.సందీప్ కుమార్ జెండా ఆవిష్కరణ

రేగొండ, జూన్ 02,మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అధికారులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ శ్వేత, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఎన్.సందీప్ కుమార్ లు జాతీయ జెండా ఆవిష్కరించి





ప్రజలకు,అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2 వ తేదిన అధికారికంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేటితో పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని, రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందన్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వరరావు,ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది,తహసిల్దార్ శ్వేత, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎస్ఐ సందీప్ కుమార్, రెండవ ఎస్ఐ షా ఖాన్, కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.




## గీసుగొండలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గీసుగొండ జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గీసుగొండలో ఘనంగా జరిగాయి.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్ జాతీయ జెండా ఆవిష్కరించి,అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల సమన్వయ కమిటీ సభ్యులు పుండ్రు జైపాల్ రెడ్డి,బోడకుంట్ల ప్రకాష్,ముంత రాజయ్య,బి.ఆర్.ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,కంబల కోటి,నమిడ్ల రాజు,కోట ప్రమోద్,దనుంజయ్,లాడే సంతోష్,ఎం.డి జహీర్,డోలే రాజేశ్వర్ రావు,కాందరి గోపాల్,మార్గం రాజు ,యూత్ నాయకులు ఆజార్, లేనిన్, అన్వేష్,నాగరాజు,అభి,చంటి,ప్రభాకర్,అభిషేక్,వివిధ గ్రామాల మాజీసర్పంచ్లు,అధ్యక్ష్య,కార్యదర్శిలు,స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల ముందు అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గీసుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలోఎంపీడీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



గీసుగొండ జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేటలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జిటిఏ)జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు అలాగే రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్,ఏఏపీసి చైర్మన్ ,స్థానిక పెద్దలు, ఉన్నత,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు

### చిరుధాన్యాల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. కన్నబాబు

వర్ధన్నపేట జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య: చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు భారత చిరుధాన్యాల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కన్నబాబు అన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపెల్లి, లేబర్తి గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భారతీయ చిరుధాన్యాల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. కన్నబాబు మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. చిరుధాన్య పంటలు సాగు విధానాన్ని, విత్తన మోతాదు, రకాలు, వాటి దిగుబడి తెలియజేశారు. చిరుధాన్యాల ఆరోగ్య ప్రయోజనాలను, విలువ ఆధారిత ఉత్పత్తులను, చిరుధాన్యాల ప్రోసెసింగ్ యంత్రాలపైన అవగాహన కల్పించారు. డా. నిర్మల మెట్ట వ్యవసాయ



పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త రైతులకు నేల మరియు నీటి పరిరక్షణను తెలిపారు. డా. సిహెచ్. సౌమ్య వ్యవసాయ శాస్త్రవేత్త వానకలానికి అనువైన ఆరతడి పంటలను గురించి చెప్పారు. చివరిగా మట్టి నమూనా పరీక్ష విధానం, పాడి పశువుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కార్తీక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష మరియు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



వాజేడు జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య ;మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ జెండా ఎగరవేసి గౌరవ వందనం చేశారు .అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మరియు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## తోటి మిత్రుడికి రూ.25వేలు ఆర్థిక సాయం



గీసుగొండ జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండ హై స్కూల్ లో 1989-90 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన చదివిన కూనమల్ల సుదర్శన్ కు ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది.ఈ సందర్భంగా తోటి మిత్రులు రూ.25 వేలు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో మిత్రులు కొడగాని రవీందర్,జక్కు మురళి,సారంపల్లి రాజిరెడ్డి,నాంపల్లి శ్రీనివాస్,తాటి సదానందం,వట్టి అంతోన్ రెడ్డి,కక్కర్ల వెంకన్న,బొత్త శ్రీనివాస్,అందె ప్రభాకర్, ఆకుల మల్లేశంతదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామాల ప్రకారం గాజూన్ 3,వ తేది నుండి రెవెన్యూ సదస్సులు

### తహసిల్దార్ జి. జగదీశ్వర్



Shedule of BhuBharati Revenue Sadassulu w.e.f 3rd June 2025 - Eturnagaram Mandal

| Sl.No | Name of the Revenue Village | Date | Name of the Team Leader & Designation | Venue | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Ramannagudem | 3/6/2025, 9 AM to 5 PM | Team 1 G Jagadeeshwar,Tahsildar | GP Office,Ramannagudem | |
| 2 | Koyaguda Yellapur | 3/6/2025, 9 AM to 5 PM | Team 2, B R Chandra Varma,Naib Tahsildar | MPPS,Koyaguda Yellapur | |
| 3 | Papkapur | 4/6/2025, 9 AM to 5 PM | Team 1 G Jagadeeshwar,Tahsildar | MPPS,Papkapur | |
| 4 | Shivapur | 4/6/2025, 9 AM to 5 PM | Team 2, B R Chandra Varma,Naib Tahsildar | GP Office,Shivapur | |
| 5 | Alugubelli | | | | |
| 6 | Gogubelly | 5/6/2025, 9 AM to 5 PM | Team 1 G Jagadeeshwar,Tahsildar | MPPS,Gogubelly | |
| 7 | Chinnagudem | | | | |
| 8 | Lingapur | | | | |
| 9 | Shapally | 5/6/2025, 9 AM to 5 PM | Team 2, B R Chandra Varma,Naib Tahsildar | GP Office Shapally | |
| 10 | Chinnaboinapally | 6/6/2025, 9 AM to 5 PM | Team 1 G Jagadeeshwar,Tahsildar | AHS,Chinnaboinapally | |
| 11 | Pedda Venkatapur | 6/6/2025, 9 AM to 5 PM | Team 2, B R Chandra Varma,Naib Tahsildar | AHS,Chinnaboinapally | |
| 12 | Kondai | 9/6/2025, 9 AM to 5 PM | Team 1 G Jagadeeshwar,Tahsildar | AUPS,Kondai | |
| 13 | Kondred | | | | |
| 14 | Malyala | 9/6/2025, 9 AM to 5 PM | Team 2, B R Chandra Varma,Naib Tahsildar | AUPS,Kondai | |
| 15 | Elishettipally | 10/6/2025, 9 AM to 5 PM | Team 1 G Jagadeeshwar,Tahsildar | Anganwadi Center, Elishettipally | |

ఏటూరునాగారం. జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి - ఆర్ ఓ ఆర్ రెవెన్యూ చట్టం ప్రకారము భూ సమస్యల పరిష్కారానికి ఏటూర్ నాగారం మండలంలో రెవెన్యూ గ్రామాల వారిగా తేది:03-06-2025 నుండి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అట్టి రెవెన్యూ సదస్సులకు సంబంధించిన షెడ్యూల్ ను మండల తహశీల్దార్, జి. జగదీశ్వర్ విడుదల చేస్తూ మండల ప్రజలందరూ భూ సమస్యల పరిష్కారానికి ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపినారు. అన్ని రకాల భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించబడునని, భూ భారతి - ఆర్ ఓ ఆర్ చట్టం నిబంధనలకు లోబడి అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపినారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 2 (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే






సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ములుగు జిల్లాకు ఇంకా మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి సదానందం, ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, ఇన్స్పెక్టర్ లు రమేష్, శంకర్, సురేష్, సంతోష్, తిరుపతి, ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

రాయపర్తి జూన్ 2(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రవణ్ కుమార్,రాయపర్తి ఆయుర్వేద హాస్పిటల్ లో డా.రవీందర్,సన్నూరు





ఆయుర్వేద హాస్పిటల్ లో డా ఉషారాణి,వెటర్నరీ హాస్పిటల్ లో డా శృతి,అమరవీరుల స్థూపం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో చైర్మన్ రామచంద్రారెడ్డి, జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు మిఠాయిలను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ కూచన ప్రకాష్, ఏపీఓ కుమార్, ఆర్ ఐ చంద్రమోహన్,ప్రవీణ్,కమల్, పద్మ కిరణ్మయి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ కేబుల్స్ సరిచేయాలి

### ములుగు డిఈ పులుసుం నాగేశ్వరరావు

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 2 (మేజర్ న్యూస్): జిల్లాలో విద్యుత్ స్తంభాలపై ఇంటర్నెట్ కేబుల్స్ సరిచేయాలని ములుగు డివిజన్ ఇంజనీర్ పులుసం నాగేశ్వరరావు ఆపరేటర్లకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిఈ కార్యాలయంలో కేబుల్ ఇంటర్నెట్ ఆపరేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని విద్యుత్ కేబుల్ టీవీ వైర్లు, వివిధ కంపెనీల ఇంటర్నెట్ వైర్లు విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా తగిలించడంతో విద్యుత్ సిబ్బందికి మరమ్మతు చేయడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. కొన్ని రోడ్ల పై కిందికి వేలాడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు ప్రతి కేబుల్ ఆపరేటర్ తన పరిధిలో వాడుకుంటున్న



విద్యుతు స్తంభాలను లెక్క తేల్చి విద్యుత్తు శాఖకు బుధవారం లోగా సమర్పించవలసిందిగా కేబుల్ ఆపరేటర్లకు సూచించారు. ఈ సమావేశంలో ములుగు విద్యుత్ శాఖ ఏడీఈ వేణుగోపాల్, ఐదు మండలాల ఏఇ లు , ములుగు జిల్లాలోని కేబుల్, ఇంటర్నెట్ ఆపరే టర్లు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు



తరిగొప్పుల జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని సోమవారం రోజున తరిగొప్పుల మండల వ్యవసాయ శాఖ అధికారి మనోహిత్ విక్రమ్ రావ్ జిలుగు విత్తనాలకు సంబంధించిన స్టాకు రిజిస్టర్ అవకతవకలు జరిగాయని తనిఖీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తరిగొప్పుల మండల కేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రానికి 80.1 క్వింటాల్లా జిలుగు దిగుమతి అయిందని దానిలో 69 .3 క్వింటాళ్ల జిలుగును మండలంలోని రైతులకు విక్రయించగా మిగిలిన 10.8 క్వింటాళ్ల జిలుగు విత్తనాల స్టాక్ ఉండాలి. కానీ రికార్డుల్లో మాత్రం 8.7 క్వింటాళ్ల ధాన్యం ఉందన్నారు మిగిలిన 2.10 క్వింటాళ్లు తేడా వస్తుందని వారు తెలిపారు ఈ తనిఖీల్లో తరిగోప్పల తహసిల్దార్ మైపాల్ రెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ రామారావు పాల్గొన్నారు 2.10 క్వింటల్లా ధాన్యం రికార్డుల్లో లేకపోవడంతో అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై శ్రీదేవి తెలిపారు వారు తెలిపారు .

## కాంగ్రెస్ తెలంగాణ తల్లి మాకొద్దు..?!
## ఐసిడిఎస్ అధికారుల తీరు



భీమదేవరపల్లి, జూన్ 02(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చిన ప్రభుత్వ అధికారులలో మాత్రం పాత తెలంగాణ తల్లి కావాలన్నట్టు కనిపిస్తుంది. కాంగ్రెస్ తెలంగాణ తల్లి వద్దు.. పాత తెలంగాణ తల్లే మాకు ముద్దు.. అన్నట్లుగా ఐసిడిఎస్ అధికారుల తీరు కనబడుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని నెలల క్రితం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చిన విషయం తెలిసిందే. తెలంగాణ తల్లికి సంబంధించి గెజిట్ కూడా విడుదల చేసింది. దీంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం ఆమోదించిన తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. కానీ దీనికి విరుద్ధంగా భీమదేవరపల్లి మండలంలోని ఐసిడిఎస్ అధికారులు పాత తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఉంచి జెండా ఆవిష్కరణ చేసి పూలమాలలు వేశారు. ప్రతి కార్యాలయంలో కొత్త తెలంగాణ తల్లి చిత్రపటం ఉండగా ఒక్క ఐసిడిఎస్ కార్యాలయంలో మాత్రమే పాత తెలంగాణ తల్లి చిత్రపటం ఉండడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ స్థానంలో కొత్త తెలంగాణ తల్లి చిత్రపటం ఉంచకపోవడంతో గత ప్రభుత్వ విధానాలనే అధికారులు కొనసాగిస్తున్నారనే చర్చ మండల వ్యాప్తంగా కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలోని తెలంగాణ తల్లి చిత్రపటాన్ని పెట్టి ఐసిడిఎస్ అధికారులు జాతీయ జెండాను ఎగురవేసిన తీరు పలు విమర్శలకు తావుతీసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఐసిడిఎస్ అధికారులు ప్రదర్శించిన తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరును తెచ్చి పెట్టేలా ఉందని పలువురు ఆరోపించారు.

# నా తెలంగాణ - కోటి రతనాల వీణ”







## పాలకుర్తిలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం..

పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అత్యంత ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఇందుకు ముందు రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దాని అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది.ఈ విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే ు ఇది తెలంగాణ ఆడబిడ్డను ప్రతిబింబించేలా, ఒక సామాన్య మహిళ రూపంలో రూపొందించబడింది. ఆకుపచ్చ చీరలో, రాష్ట్రాన్ని ప్రతినిధించే పచ్చని పంటలతో అనుబంధంగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఫలించేలా ఈ విగ్రహాన్ని తయారుచేశారు. ఇది ప్రతి తెలంగాణ వాసిలో గర్వభావాన్ని కలిగించేదిగా ఉంది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయం. ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,” అని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను,అని చెప్పారు..ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాం. ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం కూడా, అని తెలిపారు.విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి




## - ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన అంబాల గ్రామస్తులు

కమలాపూర్ జూన్ 02 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలోని 506 సర్వే నంబర్ గల భూమిని కొంది మంది వ్యక్తులు ఆక్రమించుకుని కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారని వెంటనే ఆ నిర్మాణాలను నిలివేయాలని కోరుతూ సోమవారం హనుమకొండ ఆర్డిఓ కి అంబాల గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంబాల గ్రామం నుండి కేశవాపూర్ గ్రామానికి వెళ్ళే రోడ్డు పక్కన ఉన్న భూమిని కొందరు అద్దు ఆదుపులేకుండా ప్రభుత్వ స్థలం అని తెలిసిన ఇళ్లు నిర్మించుకోవడం కాంపౌండ్ వాల్ నిర్మించుకుంటున్నారని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ గతంలో కమలాపూర్ ఎమ్మార్వో సురేష్ ను కలిసి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎమ్మార్వో ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను నిలిపి వేశారు. అదే రోజు గుట్ట వెనకాల అగ్రికల్చర్ గోదాములు నిర్మిస్తామని 80 ఫీట్ల రోడ్డు ఉండాలని సర్వే చేసి పెట్టినారు. కానీ ఇప్పటి వరకు అటు వైపు ఎవరు తొంగి చూసిన దాఖలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో భూమి ఆక్రమణకు గురై ఇప్పుడు అటు వైపు 24 ఫిట్ల భూమి మిగిలిందని ఇరువైపులా సైడు కాలువలు వేస్తే 14 ఫిట్ల రోడ్డు మాత్రమే మిగులుతుందన్నారు. అటు వైపు ఒక వాహనం వెళ్తే మరొక వాహనం వెళ్లడానికి అవకాశమే లేకుండా పోయిందని అటు వైపు దాదాపు 500 ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన రైతులు ఉన్నారని రోడ్డు చిన్నగా ఉండటం తో ప్రమాదం పొంచి ఉందని వెంటనే ఆక్రమణకు గురైన భూమిని రికవరీ చేసుకుని రోడ్డు వెడల్పు చేయాలని వినతి పత్రం లో ఆర్డీవో ను కోరారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అమరుల త్యాగాలను స్మరిస్తూ రాష్ట్రంలో ప్రజాపాలన మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూది పాల బుచ్చిరెడ్డి



శాయంపేట, జూన్ 2, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారికి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా,సాంకేతికంగా పురోగతి చెందుతుందని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలలో పాటు పర్యావరణంలో ప్రపంచం తెలంగాణ వైపు చూస్తుందని కొనియాడారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి,వైనాల కుమారస్వామి,చిందం రవి, మసికే కుమార్,సాధు నాగరాజు,మరపెల్లి రాజేందర్, బాసని రవి,వరదరాజు, ప్రపంచ రెడ్డి,లడే రాజ్ కుమార్,వడ్డేపల్లి శ్రీనివాస్,సుదర్శన్, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 13 వరకు భూభారతి పై రెవిన్యూ సదస్సులు. -తాహశీల్దార్ నాగరాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 2. భూభారతిపై తెలంగాణ రాష్ట్రం రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలుపరిచేందుకు మండలంలో నేటి నుండి 13 వరకు రెవిన్యూ సదస్సులు 17 రెవిన్యూ గ్రామ పరిధిలలో నిర్వహించడం జరుగుతుందని మండల తాహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా 3వ తేదిన గురిమెళ్ళ ,వెంకటాపురం. 4న,గౌరారం ,కొమరారం. 5న,మెట్ల తిమ్మాపురం,కంబాల పల్లి. 6న,రామచంద్రపురం,లింగగిరి. 9న, జగత్రావుపేట, కొత్తపేట. 10న, గంధంపల్లి ఉప్పలపాడు. 11న, ఇర్సులాలాపురం సింగారం. 12న,13న ,బయ్యారం, ధర్మాపురం. 13న,కాచనపల్లి పరిధిలో ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు సమావేశాలను నిర్వహించనున్నట్లు ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి, జూన్ 02(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ సునీత రాణి, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సాయిబాబు, వంగర పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ దివ్య, ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముల్కనూర్ గ్రామపంచాయతీలో ఎంపీడీవో వీరేశం, కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో కిషన్ రావు, భరతమాత మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం దేవానంద్, ముల్కనూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేశారు. భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ముల్కనూర్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం



**సోనియా గాంధీ వల్లనే స్వరాష్ట్రం సాధ్యమైంది,**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,**
**-60 ఏళ్ల బానిసత్వానికి చరమగీతం పాడిన రోజు,**
**-మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు,**

పెద్దవంగర, జూన్ 2, (సూర్య న్యూస్)అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం నందు జూన్ 2 తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ఉద్యమానికి స్వస్తి పలుకుతూ నాలుగున్నర కోట్ల ప్రజల అభీష్టం మేరకు అమరుల ఆశయాల కోసం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ దేవత సోనియా గాంధీ అని, తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఇప్పటికి ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు.

ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియామకాలతో తెలంగాణ ఉద్యమం ఆరు దశాబ్దాల పోరాట ఫలితం, అమరుల త్యాగఫలం, నాలుగున్నర కోట్ల ప్రజల స్వరాష్ట్రకాంక్ష నెరవేరిన రోజు జూన్ 2 తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని, సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జాను, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, పన్నీరు వేణు, పల్లపు లావణ్య, కనుకుంట్ల నరేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నాయకుడు జోగుగోపిని పరామర్శించిన బి.ఆర్.ఎస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు



పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని బొమ్మెర గ్రామానికి చెందిన పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ జోగు గోపి ని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. సోమవారం వారు పాలకుర్తి మండలం బమ్మెర గ్రామమానికి వెళ్లి తెలంగాణ తల్లి విగ్రహ వివాదంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపిని పరామర్శించి, అధైర్య పడొద్దు మనకు అండగా బిఆర్ఎస్ పార్టీ, మరియు మన నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నాడని, వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం ఉందని అహంకారం చూపిస్తే ప్రజలే గుణపాఠం చెప్పుతారు. అక్రమ కేసులకు భయపడమని,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ "జోగు గోపి" పై జరిగిన కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. రామర్శించిన వారిలో బిఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి,బబ్బారి శ్రీకాంత్ గౌడ్,జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్,పుస్కూరి శ్రీనివాసరావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్,దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,బిఆర్ ఎస్ నాయకులు కొల్లూరు సోమయ్య, కూతాటి నర్సింహ, గడ్డం రాజు, మహేందర్ నాయక్, వడ్లకొండ వినయ్,దేశగాని సతీష్, అష్రఫ్ పాషా, గుండె రమేష్,రాజేష్ నాయక్,మెడ విద్యాసాగర్, సురేష్ నాయక్, భరత్,అరుణ్,ప్రవీణ్, దయాకర్, కాడబోయిన యాదగిరి,యాన్నకూస యాకయ్య,జిట్టబోయిన కొమురెల్లి,జంపాల రాజు,శ్రావణ్,బొంకూరి యాకయ్య, వంగాల గణేష్, బొంకూరి ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య

## రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ



పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర రాష్ట్ర పాలకులు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సారయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 5- 6 తేదీలలో బ్యాంకుల ముందు జరిగే ధర్నాలో 11 వ తారీకున తాసిల్దార్ కార్యాలయం ముందు రైతుల పక్షాన జరిగే ఆందోళన పోరాటాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రకాల పంటలు పండించే రైతన్న సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం రైతు సంఘం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి,పొగాకు, నిమ్మ, మామిడి అన్ని రకాల కూరగాయలు పప్పు దినుసులు పండిస్తున్న రైతులు హక్కులు రక్షణ కోసం రిజర్వాయర్ బ్యాంకు నిబంధనల మేరకు బ్యాంకు డిపాజిట్ల నుండి రైతాంగానికి 18 శాతం పంట రుణాలు ఇవ్వాలని 22 శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాల్సిన బ్యాంకులు ప్రతి ఏటా పంట రుణాల విడుదల లో ప్రభుత్వం విఫలమైతుందన్నారు. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు ఆత్మహత్యలు నివారించడానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలకై హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సుల అమలు కోసం దేశానికి అన్నం పెట్టే అన్నదాత రక్షణకు జరిగే ఆందోళనలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లి సంపత్, చెరుపల్లి వెంకటయ్య, కుంట అశోక్, చిక్కుడు సమ్మయ్య, నాయిని వెంకటయ్య, కుంట మహేందర్, సంపత్, ఎల్లయ్య, కీర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ



జనగామ టౌన్ జూన్ 02 (సూర్య):-స్థానిక వీవర్స్ కాలనీ 11 వ మరియు 12 వ వార్డు నందు కొత్తగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు అధ్యక్షులు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కొరకు వేచి చూస్తున్న రేషన్ కార్డు రావడం, సన్న బియ్యం , ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ అలాగే సంక్షేమపథకాలు అమలు కావడం వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేస్తున్న కూడా ప్రచారం లో వెనుకపడిందని అన్నారు . ఈ కార్యక్రమంలో 11 వ వార్డు అధ్యక్షులు యెనగందుల వెంకటేష్, 11 వ వార్డు ఇంచార్జి బొంతపల్లి నాగరాజు, 12 వ వార్డు అధ్యక్షులు వంగ యుగంధర్, 12 వ వార్డు ఇంచార్జి శ్రీరాం శ్రీనివాస్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడం శ్రీను,యెనగందుల వెంకటేష్, బిర్రు సత్యనారాయణ, బొంతపల్లి వెంకటేశ్వర్లు(చిన్న), కొండ శ్రీను,గుమ్మడవెల్లి సత్యనారాయణ,కాముని సమ్మయ్య, దోర్నాల యాదగిరి,చక్రాల దేవానంద్,బిర్రు శ్రీను,న్యాలపల్లి విజయ్ ప్రకాష్,బీమనాథం హరీష్, బత్తిని కిషోర్, బిర్రు రవి,యెనగందుల భాను, రచ్చ శ్రీను, గోలి సత్యనారాయణ, యెనగందుల రాజు, బిట్ల అనిల్, కూరపాటి బాలాజీ, బిట్ల శివ, కొండ కిరణ్,కొంగరి మురళి, బిట్ల నవీన్ కుమార్ తదిదరులుపాల్గొన్నారు

# మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ గారి విగ్రహాన్ని శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు సంయుక్తంగా ఆవిష్కరించారు. గాంధీజీ ఆదర్శాలను స్మరించుకుంటూ, సామాజిక సమత్వం, శాంతి, అహింస వంటి విలువలను యువతలో నాటాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు భారతదేశానికి ఇచ్చిన సేవలు, ఆయన చూపిన మార్గం అనితరసాధ్యం. ఆయన ఆశయాలకే మనం పూనుకొని, గ్రామీణాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి కృషి చేయాలి. పాలకుర్తి ప్రజలకు ఈ విగ్రహం ఒక స్ఫూర్తిదాయక చిహ్నంగా నిలవాలి, అని పేర్కొన్నారు.ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ జీవితమే ఒక సందేశం. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలన్నది ఆయన కల. ఈ విగ్రహం ద్వారా ఆ విలువలను ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, అందరినీ సజీవంగా ప్రభావితం చేస్తుందని ఆశిస్తున్నాను, అని తెలిపారు.అనంతరం ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లాలో మొట్టమొదటి సారిగా పాలకుర్తి మండలం లో గాంధీజి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన బోనగిరి రంగయ్య కి మరియు ఆర్యవైశ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బోనగిరి విద్యాసాగర్ లకు ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా నుండి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మన జనగామ జిల్లాలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి మండలం వాళ్లు చేయాలని తెలపడం జరిగింది.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మా శెట్టి ఉపేందర్ మాట్లాడుతూ పాలకుర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ చేయడం ఎంతో మంచి కార్యక్రమము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బెజగం బిక్షపతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చీదర జగదీష్,ఈరెంటి సాయి కృష్ణ,వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్, యూత్ జిల్లా అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు రాపాక రఘు, మండల యూత్ అధ్యక్షుడు చారగొండ్ల శివ, మండల మహిళా అధ్యక్షురాలు బోనగిరి రమాదేవి,నాయకులు ఐ వి యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక విజయ్,ఆర్యవైశ్య నాయకులు బోనగిరి కృష్ణమూర్తి, మారం శ్రీనివాస్, దొడ్డ వెంకటేశ్వర్లు, భాజపా మండల పార్టీ అధ్యక్షుడు మారం రవికుమార్,తూములపల్లి సోమేశ్వర్,పబ్బా సంతోష్, అల్లాడి వెంకటేశ్వర్లు,రాపాక ఉదయ్,నంగునూరు మహేష్, మాదంశెట్టి భాస్కర్ , రాపాక అనిల్, రాపాక సోమశేఖర్,బొగ్గారపు నాగరాజు,ఆరూరి రవికుమార్, దొడ్డ రాజమౌళి,నాగమల్ల వనిత, బొగ్గారపు దివ్య జ్యోతి, పట్టూరి శ్రీనివాస్, మరియు మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





### - మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు

దంతాలపల్లి,జూన్02 (సూర్యన్యూస్ )బిఆర్ఎస్ పార్టీ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అరవై ఏళ్లుగా తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు,స్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బారాస పార్టీ జెండాను ఆవిష్కరించారు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు... ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా 60 ఏళ్ల ఆశ నెరవేరిన రోజు ఈరోజు నాలుగున్నర కోట్ల ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు అని మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు అన్నారు.. ఈ కార్యక్రమంలో,, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి.. బారాస పార్టీ మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్ మరియు బారాస పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ అంకం సోమేశ్వర్. బారాస పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి బారాస పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల.రామకృష్ణ.. వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తండా రాములు, రొయ్యల సురేష్ మద్దుల సుధాకర్ రెడ్డి గుండ గాని యాకయ్య మాజీ సర్పంచులు మాలోత్ వినోదా శీను ధర్మారపు నాగయ్య మాజీ ఎంపీటీసీలు దుబ్బాకల వెంకన్న బారాస పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య మాజీ వార్డు సభ్యులు గంధసిరి వెంకన్న బారాస పార్టీ ముఖ్య నాయకులు మంగి రామ్మూర్తి రాచకొండ రామ్మూర్తి చిరగాని సుధాకర్ చామకూరు వెంకన్న బాధ నరసయ్య గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు యాకూబ్ శేఖర్ .కృష్ణ ధర్మారపు హరీష్ పిటి వెంకన్న వెంకన్న నరసయ్య ఉప్పలయ్య శ్రీనివాస్ రాములు గలరు..

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడుపసునూరి నవీన్ కుమార్ జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి,పాలకుర్తి మండల ప్రజలకు అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ జడ్పీటీసీపుస్కూరి శ్రీనివాస్ రావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కదుదుల కరుణాకర్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,తాడేం రవి,బానోత్ మహేందర్ నాయక్,బెల్లి యుగెందర్,కోలా నారాయణ గౌడ్,యాకుబ్ నాయక్,బానోత్ వెంకట్ నాయక్,జిట్టబోయిన కొమురెల్లి,జీడీ మనోహర్,మామిండ్ల శోభన్ బాబు,గాదెపాక శ్రీనివాస్,ఎండీ యాకుబ్,కమ్మగాని వెంకటేశ్వర్లు, ముత్తోజు రాము,ఉప్పల సాయి,ఎండీ రాజ్ మహమ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 2.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బయ్యారం మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పి సిఈఓ పురుషోత్తం,ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాంజీ నాయక్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్ కుమార్,యునాని హాస్పిటల్లో డాక్టర్ శంకర్, కొత్తపేట విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ సుమన్,సోసైటీ కార్యాలయంలో మూల మధుకర్ రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యాలయాలలో, కళాశాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో సిబ్బంది జెండా ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీను,గాంధీ సెంటర్ నందు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు తిరుమల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల శ్రీనివాస్,తిరుమల చంద్రరెడ్డి,వేల్పుల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి,సుమన్,ఊకె రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.







పెద్దవంగర, జూన్ 2, (సూర్య న్యూస్)ఎన్నో బలిదానాలు, సుదీర్ఘకాలం ఉద్యమ ఫలితం స్వరాష్ట్రకాంక్ష నెరవేరిన రోజు,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం (జూన్ 2) సందర్భంగా మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. తాహసిల్దార్ కార్యాలయం నందు రెపరెపలాడిన జాతీయ జెండా, మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో మహేందర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం నందు పతాకావిష్కరణ,ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎంపీడీవో వేణుమాధవ్ మరియు సిబ్బందితో కలిసి ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ నందు మువ్వన్నెల జెండాకు వందనం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై క్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బందితో కలిసిజాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మువ్వన్నెల జెండాకు వందనం చేశారు. అంతేకాకుండా మండలంలోని ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయాలు, మరియు పాఠశాలల నందు మూడు రంగుల జెండా రెపరెపలాడింది.

## నేటి నుండి పాలకుర్తి మండలం రెవెన్యూ గ్రామల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

### ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### పాలకుర్తి తహసీల్దార్ నాగేశ్వరాచారీ




పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తేది 03-06-2025 నుండి 18-06-2025 వరకు పాలకుర్తి మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పాలకుర్తి తహసీల్దార్ నాగేశ్వరాచారీ తెలిపారు.పాలకుర్తి మండలానికి సంబంధించిన రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ప్రతి గ్రామంలో ప్రచురిస్తామన్నారు. భూ సంబందిత సమస్యల పరిష్కారం కొరకు సదస్సు రోజున దరకాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. మండలంలోని భూ సమస్యలు ఉన్న రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి దరకాస్తులు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావున రైతులు వారి యొక్క సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులందరూ తమ యొక్క ఆధార్ కార్డు, భూమి వివరాలు మరియు సంబంధిత పత్రాలు తీసుకొని రెవెన్యూ సదస్సులకు హాజరు కావాలని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



-జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు తాత గణేష్.




బయ్యారం మేజర్ న్యూస్ సూర్య.జూన్ 2.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మెయిన్ రోడ్ అంబేద్కర్ సెంటర్ నందు పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలందరికీతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూపొద్దుపొడుపును చూసిన తెలంగాణ బిడ్డలు, ఆనాటి చీకట్లను చీల్చుకుంటూ బయటికొచ్చిన రోజు జూన్ రెండు అని, ఆ మాట తలుచుకుంటేనే తెలంగాణ ప్రజల గుండె ఉప్పొంగుతుందని, ఇది ఒక దినోత్సవం కాదు వందల మంది వీరుల నెత్తురుతో వేల మంది త్యాగాలతో లక్షల మంది పోరాటాలతో పుట్టిన పండుగ ఇది. కథ కాదు తరతరాల ఆవేదన ఆత్మగౌరవ పోరాటగాథ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక కేసిఆర్ నాయకత్వ పరిపాలనలో ప్రగతిఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిశాయని తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,ఐలయ్య,మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్,జగన్,వీరన్న, రాంకోటి,శ్రీను, దేవోజి,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్, పోతుగంటి గణేష్,గణేష్,ఆర్.వి,రవి,చందు సందీప్,రచ్చ చంద్రమౌళి,మునేందర్,తొట్టి హరీష్,అనిల్,రాజేష్,లింగస్వామి,వీరబాబు,రావూరి శరత్,పుల్లయ్య,రాము,యాకయ్య,సురేష్,బి.ఆర్.ఎస్. పార్టీ మండల మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



ఆత్మకూరు జూన్ 02, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తాహసిల్దారు జగన్మోహన్ రెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ భాస్కర మూర్తి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### శ్రీ సోమేశ్వర స్వామికి అజ్ఞాత భక్తుడు బంగారు నాగాభరణం బహుకరణ

### రూ. 24 లక్షల విలువైన 449 గ్రాముల మిశ్రమ బంగారు నాగభరణం



పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి వారికి ఓ అజ్ఞాత భక్తుడు బంగారు నాగాభరణం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. సోమవారం అజ్ఞాత భక్తులు సోమేశ్వర స్వామి దర్శించుకొని రూ. 24 లక్షల విలువైన 449 గ్రాముల బంగారు నాగాభరణం స్వామివారి ప్రాణమట్టంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ మహా మండపంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబుకు అందజేశారు, భక్తుడిని ఈవో,అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న శర్మ,ఉప ప్రధాన అర్చకులు దేవగిరి రమేష్ శర్మ,ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య,అర్చకులు దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్,బెల్లి యాకయ్య సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎంపీ..




మహబూబాబాద్ జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను, బి ఆర్ ఎస్ పార్టీ జెండాను భారస జిల్లా అధ్యక్షులు,మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులుకవిత మాలోత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,మర్రి రంగారావు,పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మంచి నీటి కొరత ను తీర్చడానికి 14 లక్షల నిధులు మంజూరు







గూడూరు జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య):గూడూరు గ్రామ నీటి కొరతను తీర్చడానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ గారు14 లక్షల నిధులు మంజూరు చేశారు సోమవారం రోజున గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొమ్మాయికుంట చెరువు నుండి గూడూరు గ్రామమునకు వాటర్ పైప్ లైన్ నిర్మాణం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ భవాని ఎంపీడీవో వీరస్వామి మిషన్ భగీరథ డి ఈ శ్రీనివాస్ , ఏఈ దినేష్ గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి,గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టా వెంకన్న,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచ్లు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తపాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారికి నివాళులు

దేవరుప్పుల జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మండల ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపి తెలంగాణ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన.. ఆరు దశాబ్దాల నిరీక్షణకు కాంగ్రెస్ పార్టీ తెరదించిందని అన్నారు. ఎన్నో ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వివరించారు. బీఆర్ఎస్ పదేళ్ల ఆర్థిక విధ్వంసాన్ని అధిగమిస్తూ.. పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ బాటలో తెలంగాణ నడుస్తోందని, రెండు కళ్ల సిద్ధాంతంతో పాలన సాగుతోందని తెలిపారు. అనంతరం మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసుకున్న తొలి ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండు కృష్ణ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ ఆకుల సోమనర్సయ్య జక్కుల గంగరాజు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య వంగ దశరథ వరికెల రతన్ జీ మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్ పులిగిల్ల ఎల్లయ్య దౌపాటి రవి పోతిరెడ్డి లీనారెడ్డి చిలుకూరి చంద్రమౌళి పులిపంపుల భాస్కర్ గూగులోత్ రాజేందర్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు దేవుడితో సమానం వారిని గౌరవించడం సమాజం బాధ్యత.

### మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్





కొత్తగూడ, జూన్ 02 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలోశ్రీ గుంజేడు ముసలమ్మ మహిళ మండల సమైక్య దివ్యాంగుల పునరా వాసా కేంద్రంలో మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ జీవిత దంపతుల కుమార్తె రుహిర జన్మదిన వేడుక సందర్భంగా దివాంగులకు అన్నదానం పండ్లు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా మల్లెలరణధీర్ మాట్లాడుతూ కొత్తగూడ మండల కేంద్రంలో దివ్యాంగుల కేంద్రం ఉండడం మన గ్రామానికి సంతోషమైన విషయం ఎందుకంటే దివ్యాంగులు దేవుడితో సమానం వారిని గౌరవించి వారి పట్ల మర్యాద వహించడం చాలా మంచిది మరియు ఆశీర్వాదం కూడా నా కూతురు జన్మదిన వేడుక సందర్భంగా వీరందరికీ నేను ఆహారం పెట్టడం నా అదృష్టం నా బిడ్డకు ఆశీర్వాదకరం వీరికి చేసిన పుణ్యకార్యం నాకు నాకుటుంబానికి దీవెనకరంగా ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నాను అదేవిధంగా కొత్తగూడ మండలంలో దివ్యాంగులు ఎక్కడ ఉన్నా ఈ దివ్యాంగుల కేంద్రంలోకి తీసుకు రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎ పి ఎం శ్రీనివాస్, వార్డెన్ మల్లెల భాగ్యలక్ష్మి, మండల సమైక్య అధ్యక్షురాలు అలేం సంధ్య, కార్యదర్శి సులోచన, కోశాధికారి శాంత, సిసి ఎలీషా, సిసి వాసంవీరస్వామి, సిసి సాంబయ్య, అకౌంటెంట్ సత్యం, ఆపరేటర్ సంధ్య,ఈ ఐ సి ఆర్ పి స్వప్న, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూభారతి పై రెవిన్యూ సదస్సులు

### మండలంలోని అన్ని గ్రామాలలో

**- 3 నుండి 16 వరకు నిర్వహణ,**

**- ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి,**

**-ఎమ్మార్వో మహేందర్,**



పెద్దవంగర, జూన్ 2, (సూర్య న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ధరణి స్థానంలో భూభారతి రెవిన్యూ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ భూభారతి రెవిన్యూ చట్టం ద్వారా రైతులకు ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించే విధంగా ఉంటుందని, మండలంలో అన్ని గ్రామాలలో నేటి నుండి 16వ తారీకు వరకు భూభారతిపై రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని తాహాసిల్దార్ మహేందర్ అన్నారు 3న పోచారం, 4 న బొమ్మకల్, 5 న కొరిపెల్లి, 6 న వడ్డేకొత్తపల్లి, 9న చిట్యాల, 10 న గంట్లకుంట, 11 న పోచంపల్లి, 12 న అవుతాపురం, 13 చిన్నవంగర, 16 న పెద్దవంగరలో జరుగును. రైతులందరూ తమ తమ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే సదస్సులో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా పట్టాలు గాని వ్యవసాయ భూములు, ఒక రైతు పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన భూమి వారికి తెలియకుండానే మరొక రైతుకు రిజిస్ట్రేషన్ అయి ఉండడం, ఇవే కాకుండా రైతుకు తన భూమి పట్టా కాకుండా అసలు సర్వే నెంబర్ కనిపించకుండా పోవడం, ఇంతకుముందు పెట్టుకున్న సాదా బైనమా అప్లికేషన్లన్నింటిని పరిష్కరించబడతాయని తెలిపారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు.



### ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులువిరమించుకోవాలి

కొత్తగూడ జూన్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రము లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ సోమ వారం రోజున చాట్ల పోట్టయ్య, ఎంపీ యుపిఎస్ ఆధ్వర్యంలోసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లాఅధ్యక్షులునెల్లుట్ల భాస్కర్,మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలనికోరారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం,ప్రకటిస్తూనే,మరోవైపుపాఠశాలల్లోఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతాఉపాధ్యాయులకు,అధికారులకు శిక్షణ మరియు బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైనప్రభావం చూపే అవకాశం,ఉందన్నారు.ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకుఒకేఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు.ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గుచూపించడంజరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమకార్యక్రమంచేపడతామని అన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 అనేది కేవలం ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని,ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు.ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని,భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు.ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాసం .ప్రభాకర్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కౌన్సిలర్లు ఎల్ రమేష్, డి.సరస్వతి మరియు మండల ఉపాధ్యక్షులు డి సుధాకర్, జుమ్యాలాల్, అజ్మీర కోటి వాసం .ప్రమీల మండల కార్యదర్శులు,ఎన్.సుమన్ ,వెంకన్న ,, ఎండి. పాషా మియా, ఎం .సూరయ్య, ఎన్ .కృష్ణమోహన్ మరియు బి.సరియా తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**- దంతాలపల్లి తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి**

**-దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు**

**- వ్యవసాయ అధికారులు పి వాహిని మురహరి దీక్షిత్ కుమార్**

దంతాలపల్లి జూన్ 02(సూర్య న్యూస్) మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు దంతాలపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు అదేవిధంగా దంతాలపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై పిల్లల రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు గున్నేపల్లి రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దంతాలపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి పి.వాహిని జెండా ఎగరవేశారు, గున్నేపల్లి రైతు వేదికలు వ్యవసాయ విస్తరణ అధికారి మురహరి దీక్షిత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నో బలిదానాలతో సుదీర్ఘకాల ఉద్యమంలో స్వరాష్ట్ర సిద్ధించిందని అందుకు రాష్ట్ర ప్రజల ఆనందోత్సాహాలతో ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు తెలంగాణ ఉద్యమకారులు వారు చేసిన ఉద్యమాన్ని కొనియాడారు కార్యక్రమంలో భాగంగా గున్నపల్లి గ్రామ ప్రత్యేక అధికారి డిటి శ్రీలత గ్రామ కార్యదర్శి మరియు నాయకులు రైతులు, మధు రెడ్డి పాల్గొనడం జరిగింది.

## అట్టహాసంగా.. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



దేవరుప్పుల జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మినారాయణ, తహశీల్దార్ కార్యాలయం నందు, తహశీల్దార్ అండాలు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సృజన్ కుమార్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లచ్చు నాయక్, సీనియర్ అసిస్టెంట్ కృపాకర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు ఏపీవో శ్రీనివాస్ ఏపిఎం వెంకట్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు దేవుడితో సమానం వారిని గౌరవించడం సమాజం బాధ్యత. మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్





కొత్తగూడ, జూన్ 02 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలోశ్రీ గుంజేడు ముసలమ్మ మహిళ మండల సమైక్య దివ్యాంగుల పునరా వాసా కేంద్రంలో మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ జీవిత దంపతుల కుమార్తె రుహిర జన్మదిన వేడుక సందర్భంగా దివాంగులకు అన్నదానం పండ్లు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా మల్లెలరణధీర్ మాట్లాడుతూ కొత్తగూడ మండల కేంద్రంలో దివ్యాంగుల కేంద్రం ఉండడం మన గ్రామానికి సంతోషమైన విషయం ఎందుకంటే దివ్యాంగులు దేవుడితో సమానం వారిని గౌరవించి వారి పట్ల మర్యాద వహించడం చాలా మంచిది మరియు ఆశీర్వాదం కూడా నా కూతురు జన్మదిన వేడుక సందర్భంగా వీరందరికీ నేను ఆహారం పెట్టడం నా అదృష్టం నా బిడ్డకు ఆశీర్వాదకరం వీరికి చేసిన పుణ్యకార్యం నాకు నాకుటుంబానికి దీవెనకరంగా ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నాను అదేవిధంగా కొత్తగూడ మండలంలో దివ్యాంగులు ఎక్కడ ఉన్నా ఈ దివ్యాంగుల కేంద్రంలోకి తీసుకు రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎ పి ఎం శ్రీనివాస్, వార్డెన్ మల్లెల భాగ్యలక్ష్మి, మండల సమైక్య అధ్యక్షురాలు అలేం సంధ్య, కార్యదర్శి సులోచన, కోశాధికారి శాంత, సిసి ఎలీషా, సిసి వాసంవీరస్వామి, సిసి సాంబయ్య, అకౌంటెంట్ సత్యం, ఆపరేటర్ సంధ్య,ఈ ఐ సి ఆర్ పి స్వప్న, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను సన్మానించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



దేవరుప్పుల జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం రాజ్ భవన్ లో నిర్వహించిన సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమంలో దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ప్రిన్సిపల్ సెక్రెటరీ దానం కిషోర్. ఈ సందర్భంగా చిందు యక్షగానికి జీవం పోసిన గడ్డం సమ్మయ్య కల మహోన్నతమైనదని ఆయన కలను అభినందిస్తూ సత్కరించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ గంటా చక్రపాణి డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ఐఐసిటి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా




## పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



పాలకుర్తి జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనది ఎంతో మంది ఉద్యమకారుల త్యాగఫలితంగా. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అనేది ప్రతి ఒక్కరికి గర్వకారణం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని రంగాల్లో అమూల్యమైన పురోగతి జరిగింది. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గమనార్హం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు మా పాలకుర్తి నియోజకవర్గం సిద్ధంగా ఉంది, అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం. యువత కోసం ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పథకాలు, రైతుల కోసం అధునాతన వ్యవసాయ విధానాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాను అని పేర్కొన్నారు. రాష్ట్ర గీతం ఆలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు, వయో వృద్ధుల అభినందనలతో కార్యక్రమం వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హరిశ్చంద్ర గారు, పాలకుర్తి తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీఓ ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, ఎం ఈ ఓ పోతుగంటి నరసయ్య, యం ఆర్ ఐ రాకేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




## -జెండా ఆవిష్కరణ చేసిన మండల పార్టీ అధ్యక్షులు, కొమ్మన బోయిన వేణు యాదవ్.

కొత్తగూడ,.జూన్ 02.(మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్త గూడ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు కొమ్మన బోయిన వేణు యాదవ్ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలందరికీతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా గా పోరాటాలు చేసి ప్రాణాలనుసైతంలెక్కచేయకుండా స్వరాష్ట్రం సాధన కోసం ఎందరో వీరులు ఉద్యమం చేసిన చరిత్ర తెలంగాణ మట్టికి ఉందని పొద్దుపొడుపును చూసిన తెలంగాణ బిడ్డలు, ఆనాటి చీకట్లనుచీల్చుకుంటూ బయటికొచ్చిన రోజు జూన్ రెండుఅని,ఆమాటతలుచుకుంటేనే తెలంగాణ ప్రజలగుండెఉప్పొంగుతుందని ఇది ఒక దినోత్సవం కాదు వందల మంది వీరుల నెత్తురుతో వేల మంది త్యాగాలతో లక్షల మంది పోరాటాలతో పుట్టిన పండుగ ఇది. కథ కాదు తరతరాల ఆవేదన ఆత్మగౌరవ పోరాటగాథ ఆని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక కేసిఆర్,నాయకత్వపరిపాలనలో ప్రగతిఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిశాయని తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, ఈసం సాయికిరణ్, అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ధనసరి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, సల్లూరి సారంగపాణి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకూబ్ పాషా,

మాజీ ఎంపిటీసీ మోకాళ్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వాసం వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు దారం సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య, తేజావత్ మురళి నాయక్, అజ్మీర రాజన్న నాయక్, జిమ్మడి శ్రీనివాస్, పస్తం ఎల్లయ్య, తినబోయిన అశోక్ బొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ....
### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్...



మహబూబాబాద్ జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అనంతరం పోలీస్ సిబ్బంది, అధికారులకు ఎస్పీ పోలీస్ పతకాలు అందచేశారు.

### ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాడుదాం....
### గుగులోత్ కిషన్ నాయక్....



మహబూబాబాద్ జూన్ 02మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిరిజన,సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించి 12 సంవత్సరాలు అవుతున్న తెలంగాణలో పీడిత శ్రామిక వర్గాలు, నిరుద్యోగులు, రైతాంగానికి నీళ్లు, నిధులు, నియామకాలు అంతంత మాత్రమే ఉన్నాయి. నాడు వలసవాద ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ దోపిడీకి గురై ఎన్నో త్యాగాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.అయినా రాష్ట్రంలో దోపిడీ, దౌర్జన్యాలు, అన్యాయాలు, నీళ్లు, నిధులు, నియామకాలు ఇప్పటికీ ప్రాధాన్యత లేకపోవడం విచారకరం. పీడిత శ్రామిక నిరుద్యోగులకు, రైతాంగానికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కోసం ప్రజా తెలంగాణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైస శ్రీనివాస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగ్య నాయక్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులుసామ పాపన్న, గుజ్జు దేవేందర్, లాయర్లు మామిడాల సత్యనారాయణ,వాసం ఆనంద్,కొప్పుల రమేష్, చేపూరి గణేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలేష్ రాయి,మాజీ వార్డ్ కౌన్సిలర్ దాసరి రావిష్,తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# అధునాతన సంకేతిక పరిజ్ఞానంతో సెయింట్ మేరీస్ పాఠశాలలో విద్యాబోధన











### నిజమైన ఫలితాలకు అసలైన నిదర్శనం, దంతాలపల్లి సెయింట్ మేరీస్
### - త్వరలో అడ్మిషన్లు ప్రారంభం
### - కరస్పాండెంట్ అండ్ చైర్ పర్సన్ పసల మరియన్న విజయ

దంతాలపల్లి జూన్02, (సూర్య న్యూస్)2024-2025 లో పదవ తరగతి ఫలితాలలో సెయింట్. సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, దంతాలపల్లి ప్రభంజనం సృష్టించింది 100% ఫలితాలు సాధించి దంతాలపల్లిలోనెంబర్ 01 గా నిలిచింది. మన సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, దంతాలపల్లి, డే కమ్ రెసిడెన్షియల్ మరియు సెమీ రెసిడెన్షియల్ తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపబడి విద్యా రంగంలో 30 యెల్ల అనుభవం కలిగి మోత్కూర్ సెయింట్ ఆన్స్ స్కూల్ని ఎంతో విజయవంతంగా నడిపిస్తు ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన పసల మరియన్నా మరియూ విజయ ఇప్పుడు సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, దంతాలపల్లి లో అందరికీ నాణ్యమైన మరియు ఉత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన డిజిటల్ క్లాస్ ద్వారా ఐఐటి,జేఈఈ మరియు నీట్ ఫౌండేషన్ కోర్సుల ద్వారా విద్యను అందించడం. మరియు లీడ్ కరికులం ద్వారా నర్సరీ నుండి 10వ తరగతి వరకు డిజిటల్ కంటెంట్ చే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అత్యుత్తమ అర్హత కలిగిన ఉపాధ్యాయులచే కేవలం ఇంగ్లీషు లోనే విద్యా బోధన. ఆహ్లాదకరమైన క్రీడ స్థలంలో మన పాఠశాల జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యే విధంగా క్రీడల శిక్షణ మరియు ఇండోర్ గేమ్స్ ఆత్మరక్షణ శిక్షణలో కరాటే, థైక్వాండు నేర్పించడం జరుగుతుంది. యాజమాన్యం దాతృత్వం అనాథ పిల్లలకు ఉచిత విద్య బోధన. బస్సు సౌకర్యం కలదు.ఇంటిని మరపించు విధంగా బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి కలదు. అడ్మిషన్ల జరుగుచున్నవి సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 1) కరస్పాండెంట్ : 91776237582)ఛైర్పర్సన్: 6300165381
3)ప్రిన్సిపాల్: 9908555733సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, దంతాలపల్లి. డే కమ్ రెసిడెన్షియల్ మరియు సెమీ రెసిడెన్షియల్.

# అమరవీరుల స్థూపానికి ఘోర అవమానం....!?




### -కురవి అమరవీరుల స్తూపాన్ని పట్టించుకునే వారేలేరా.

కురవి,జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని బైపాస్ సెంటర్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించకపోవడం తో అమరవీరుల స్తూపం అవమానానికి గురైంది.నాడు ఉద్యమ కాలం లో నిర్మించిన స్మారక స్థూపాన్ని అధికార పార్టీ, మిత్రపక్షాలు ప్రతిపక్షాలు, ఎవరికి వారు కార్యక్రమాలు నిర్వహించుకుని ఎవరి దారిన వాళ్ళు వెల్లారు. వందల మంది ప్రాణ త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైంది. తెలంగాణ పోరాటంలో వందల మంది ప్రాణ త్యాగాలకు గుర్తుగా అమరవీరుల స్థూపాన్ని ప్రధాన రహదారిలో ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా.. ముందుగా అమరవీరుల స్థూపానికి దండ వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనవాయితీ. అలాంటిది రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు మరువడం చాలా బాధాకరమైన విషయం.ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజా ప్రతినిధులు నాయకులు ఎటైనా వెళ్లాలంటే ప్రధాన రహదారి మార్గం ఇదే. అయినా పట్టించుకోకపోవడంపై పలు విమర్శలొస్తున్నాయి.ఏది ఏమి అయినా అమరులను మర్వడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేస్తున్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -నేటి నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు

### సీరోల్ తహసీల్దార్ పున్నం చందర్ .



కురవి,జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీరోల్ తహసీల్దార్ పున్నం చందర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.సీరోలు మండలంలోజూన్ 3 తేదీ సిరోలు జడ్పీఎస్ ఎస్, 4 తేది రేకుల తండ మరియు కొర్లకుంట తండ,6 తేదీ మన్నెగూడెం రైతు వేదిక నందు,9 వ తేది అందనలపాడు మరుయు మోదుగడ్డ తండ, 10 వ తేది చిలుకోయాల పాడు,11వ తేది చింతపల్లి మరియు పెద్దలాల్ తండ,12 వ తేది కొత్తురు సి గ్రామం, 13 వ తేది తాళ్ళసంకీస మరియు వస్రం తండ గ్రామం,14 వ తేది బిల్యతండ,16 వ తేది ఉప్పరిగూడెం మరియు గోపతండ
17 వ తేది బురుగు చెట్టు తండ,18 వ తేది కాంపెల్లి గ్రామం ,19 వ తేది కాంపల్లి తండ ,20 వ తేది బిల్యానాయక్ తండ గ్రామం రెవిన్యూ సదస్సులు ఉంటాయి అని అన్నారు.రైతులు సాధాబైనమ,సర్వే నెంబర్ మార్పులు ఇతర సమస్య ఉంటే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## నేటి నుండి భూభారతి పై రెవిన్యూ సదస్సులు మండలంలోని అన్ని గ్రామాలలో

### - 3 నుండి 19 వరకు నిర్వహణ,

### - ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి,

### - తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి,

ఆత్మకూరు, జూన్ 02, మేజర్ న్యూస్(సూర్య )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ధరణి స్థానంలో భూభారతి రెవిన్యూ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ భూభారతి రెవిన్యూ చట్టం ద్వారా రైతులకు ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించే విధంగా ఉంటుందని, మండలంలో ని అన్ని గ్రామాలలో నేటి నుండి 19వ తారీకు వరకు భూభారతిపై రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని తాహాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 3న ఆగ్రామ్ పహాడ్, 4 న అక్కంపేట 5 న పెద్దాపురం, 6 న చౌళ్ళపల్లి, 9న కామారం, 10 న పెంచికలపేట, 11 న నీరుకుళ్ళ, 12 న కటాక్షా పూర్, 13 న హౌజుబుజురుగు, 16 న కొత్తగట్టు 17 న మల్కపేట 18న బ్రాహ్మణ పెల్లి 19న ఆత్మకూరు లో జరుగును. రైతులందరూ తమ తమ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే సదస్సులో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా పట్టాలు గాని వ్యవసాయ భూములు, ఒక రైతు పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన భూమి వారికి తెలియకుండానే మరొక రైతుకు రిజిస్ట్రేషన్ అయి ఉండడం, ఇవే కాకుండా రైతుకు తన భూమి పట్టా కాకుండా అసలు సర్వే నెంబర్ కనిపించకుండా పోవడం, ఇంతకుముందు పెట్టుకున్న సాదా బైనమా అప్లికేషన్లన్నింటిని పరిష్కరించబడతాయని తెలిపారు.

## అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన హనుమాన్ గుడి,దుర్గమ్మగుడి పండుగలవైభవం....



నెల్లికుదురు జూన్ 2 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆలేరు శివారుహేమ్లా తండా గ్రామపంచాయతీపరిధిలో గత మూడు రోజులుగా హనుమాన్ గుడి,బొడ్రాయి ప్రతిష్టాపనతో పాటుగా దుర్గమ్మ గుడి పండుగనుఅత్యంత వైభవపేతంగా నిర్వహిస్తూ,సోమవారంప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బానోతురత్య, పంతులు,జి భాస్కర్,ఎం శంకర్,బాలకృష్ణ, రాజేష్,నరు,సంపత్,మోహన్, బాలాజీ, వీరన్న,నరేష్,బి కిసాన్,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







### అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల స్థూపానికి నివాళులు

### తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారికి విగ్రహానికి నివాళులు

దేవరుప్పుల జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అమరవీరులను స్మరించుకున్నారు. అనంతరం మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన ఉద్యమ స్పూర్తి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి ఎండి కాసీమ్ కూతాటి నరసింహులు అనంతోజు కృష్ణమూర్తి తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు గేమా నాయక్ బాష్పాక అబ్బయ్య గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మేడ విద్యాసాగర్ సులుగూరి మహేష్ తాళ్లపల్లి మహేష్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ మేడ దయాకర్ వడ్లకొండ వినయ్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ మనోజ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తత నడుమ రాష్ట్ర అవతరణ వేడుకలు



### డోర్నకల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతల ర్యాలీ,తోపులాట

### అధికార యంత్రాంగం విఫలం

డోర్నకల్ జూన్02: మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలు పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకోంటే డోర్నకల్ పట్టణంలో మాత్రం టెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళ్లితేడోర్నకల్ మండల కేంద్రంలోబీఆర్ఎస్ గద్దెపై కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవ స్టేజ్ ఏర్పాటు చేయడంపై బిఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.అవతరణ వేడుకలు చాలెంజ్ గా వేడుకలు నిర్వహించాలని ఇరు పార్టీలు సిద్ధమయ్యాయి.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం అవడంతో ముత్యాలమ్మ గుడి సెంటర్ల లో జాతీయ జెండాలతో పాటు తమ పార్టీ జెండాలను ఎగరేసేందుకు ఇరు పార్టీలు సిద్ధమయ్యాయి.బీఆర్ఎస్ పార్టీ నాయకులు గులాబి జెండాను ఎగరేసేందుకు గద్దెను ఎర్పాటు చేయగా అదే స్థానంలో గద్దెకు అడ్డంగా అవతరణ వేడుకకు స్టేజీని కాంగ్రెస్ నాయకుల ఏర్పాటు చేశారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం చెప్పగా ఎవ్వరి అనుమతి తీసుకోని గద్దె ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నాయకులు వాదించారు.దీనితో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ రైల్వే స్టేషన్ సమీపంలోకి మార్చారు.



**పోటా పోటీ గా జనసమీకరణ**

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు గ్రామల నుంచి భారీగా జనసమీకరణ చేసి తమ పార్టీ బలాన్ని ప్రదర్శించే విధంగా ఇరు పార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో అధికార,ప్రతిపక్ష పార్టీల మధ్య తోపులాట చోటుచేసుకుంది.
బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి గాంధీ సెంటర్ వైపు ర్యాలీ గా రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించే సెంటర్ లో ఇరుపార్టీల నేతల మధ్య తోపులాట జరిగింది.ఇరుపార్టీల కార్యకర్తలు బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఆదివారం సాయంత్రం నుండి ఇరుపార్టీల నేతలు పోటాపోటీగా కార్యక్రమం నిర్వహించే సంగతి తెలిసిందే అయినా పరిస్థితి అంచనా వేయడంలో అదుపు చేయడంలో పోలీసు శాఖ పూర్తిగా విఫలం అయినట్లు మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది.

## కొత్తగూడలో స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య





కొత్తగూడ, జూన్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్త గూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క వారి సూచనల మేరకు జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రివర్ణ పతాకం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ..
జూన్ 02 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజుఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజునాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం అసాధ్యభావనను, సుసాధ్యాం చేసిన శు భదినం స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం..తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతూ.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోత్ విజయ రూప్సింగ్ ఎక్స్ ఎంపీపీ %ఒ% జిల్లా ప్రధాన కార్యదర్శి. పులుసం పుష్పలత ఎక్స్ జెడ్పిటిసి. బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.ఇర్ప రాజేశ్వర్ మండల అధికార ప్రతినిధి.బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులుసిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా. కే దాసుప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు.కట్రోజు బిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు.శిరబోయిన సాయి యాదగిరి కిరణ్. మెకానిక్ కృష్ణ. జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల డిప్యూటీ తహసీల్దార్ గా విజయ్ కుమార్ బాధ్యతలు



దేవరుప్పుల జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల డిప్యూటీ తహసీల్దార్ గా బి. విజయ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇరిగేషన్ స్టేషన్ ఘన్పూర్ డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తించి బదిలీపై దేవరుప్పుల తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తించిన లచ్చు నాయక్ జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# అంగరంగ వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన.







### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి.

సంగెం, జూన్ 02 (మేజర్ న్యూస్ సూర్య ) మండలంలోని నల్లబెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జగ్గు నాయక్ తండాలో సోమవారం రోజున ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట చేశారు. తండా మహిళలు యువకులు పెద్దలు భక్తిశ్రద్ధలతో దుర్గామాత విగ్రహాన్ని నూతన గుడిలో అమ్మవారిని పూజారులు మంత్రో ధ్యానాలతో ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి శ్రీ బంజారా కుల దైవమైన దుర్గామాత దేవాలయ నూతన ప్రతిష్టాపన కు, హాజరై అమ్మవారికి పట్టు చీర సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా వాసులు అందరూ తలా కొంత డబ్బులు వేసుకొని విగ్రహాన్ని కొనుగోలు చేసి ప్రతిష్టాపన చేసుకోవటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.దుర్గమ్మ తల్లి కనుకరించి తండాలో పిల్లా పాపలని చల్లగా చూడాలని వేడుకున్నారు.అమ్మవారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. తండా లో త్రిశక్తి దుర్గామాత ఆలయాన్ని నిర్మించుకుని విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి, మొలుగూరి శ్రీనివాస్, భూక్య వెంకన్న, చిర్రా బాబు, నీరటి రాజు, అనుముల రాజు, పెండ్లి రమేష్, లక్క శీను, పాణి,కాగితాల సాయికుమార్, అవనిగంటి సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరులో అట్టహాసంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





ఆత్మకూరు జూన్ 02, మేజర్ న్యూస్ (సూర్య):హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండల కేంద్రంలో విశ్వ రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో భాగంగా బాబా సాహెబ్ విగ్రహానికి అన్ని విధాలుగా శ్రమకు ఓర్చుకొని గొప్పసంకల్పంగా భావించి విగ్రహ నిర్మాణం పూర్తి చేసిన వారిలో ఉన్నటువంటి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, నద్దునూరి రఘు, సంగె మహేందర్, బరుపట్ల అయోధ్య, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్ గారలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సునంద సుధాకర్ రెడ్డి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, మాజీ ఎంపిటిసి ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, రాజస్వామి ,మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్ ముద్దం సాంబయ్య ,ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచ్ లు, సీనియర్ నాయకులు ఎనక తల రవీందర్, అబ్దుల్ గఫార్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ టిఎస్పిఎస్సి డైరెక్టర్లు ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ,కాంగ్రెస్ జిల్లా నాయకులు, కాంగ్రెస్ మండల నాయకులు ,కాంగ్రెస్ యూత్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు, మండలంలోని సకల గ్రామాల ప్రజలు మొదలగు తదితర నాయకులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవేడుకలు.



కొత్తగూడ జూన్ 02 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్త గూడబిజెపి మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ..నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ఆరవది ఏండ్ల ఆరాటం ప్రజల అస్తిత్వపు ఆత్మ గౌరవ పోరాటం నా తెలంగాణ అమరవీరుల పోరాట ఫలితంగా చిన్నమ్మ సుష్మ స్వరాజ్ గారి వంటి ఎందరో మహానీయులు యోగ దనంతో స్వరాష్ట్రమై పులకించిన పుడమి తల్లి నా తెలంగాణ మహనీయులు ఆశయాలతో ఆశయ సిద్ది కై అమరవీరుల ఆత్మ ఫలితంగా అవతరించిన నెల నా తెలంగాణ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులు త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు బోనాల ప్రవీణ్ కుమార్ చారి. వజ్జరవి . జిల్లా నాయకులు వాసంసారయ్య. మండల ఉపాధ్యక్షులు బూర్గసారంగపాణి. శ్రీనివాస్. రామయ్య పిన్నింటి రవీందర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తరిగొప్పుల జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మైపాల్ రెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ రామారావు ఎస్సై శ్రీదేవి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



తరిగొప్పుల జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలోని అక్కరాజపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల రామచంద్రం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా రెయిన్బో యూత్ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భోగం అనుప్ మాజీ అధ్యక్షులు అంకం రాజు మంచినీళ్ల హరిప్రసాద్ రవీందర్ అక్తర్ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు



తరిగొప్పుల జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని సోమవారం రోజున తరిగొప్పుల మండల వ్యవసాయ శాఖ అధికారి మనోహిత్ విక్రమ్ రావ్ జిలుగు విత్తనాలకు సంబంధించిన స్టాకు రిజిస్టర్ అవకతవకలు జరిగాయని తనిఖీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తరిగొప్పుల మండల కేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రానికి 80.1 క్వింటాల్లా జిలుగు దిగుమతి అయిందని దానిలో 69 .3 క్వింటాళ్ల జిలుగును మండలంలోని రైతులకు విక్రయించగా మిగిలిన 10.8 క్వింటాళ్ల జిలుగు విత్తనాల స్టాక్ ఉండాలి. కానీ రికార్డుల్లో మాత్రం 8.7 క్వింటాళ్ల ధాన్యం ఉందన్నారు మిగిలిన 2.10 క్వింటాళ్లు తేడా వస్తుందని వారు తెలిపారు ఈ తనిఖీల్లో తరిగోప్పుల తహసిల్దార్ మైపాల్ రెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ రామారావు పాల్గొన్నారు 2.10 క్వింటల్లా ధాన్యం రికార్డుల్లో లేకపోవడంతో అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై శ్రీదేవి తెలిపారు వారు తెలిపారు .

# సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ





**- మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్**

**- కేసీఆర్ నిజస్వరూపం బయటపడిన వేళ గత ఎన్నికల్లో కాంగ్రెస్ కి పట్టం కట్టిన తెలంగాణ ప్రజలు**

**- తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి**

కమలాపూర్ జూన్ 02 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల కోరిక ను సోనియమ్మ తీర్చిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోని అమ్మకు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతోమంది ప్రాణ త్యాగం చేయడం జరిగిందని ఆ అమరవీరులకు నివాళులు అర్పించడం ఎంతో అవసరం అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీని కాదని కెసిఆర్ కు పట్టం కడితే ప్రజలకు ఏమి చేసింది లేదని గమనించిన ప్రజలు గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని తిరస్కరించారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను కేసీఆర్ చేరదీసింది లేదని సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా నిలవడం కోసం ముందడుగు వేశారని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని, అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దులా పరిగెడుతుందని కొనియాడారు. నీళ్లు నిధులు నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తుందని నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 65 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ నాయకులు తౌటం రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, మిల్కురి శ్రీనివాస్, అనిల్ రెడ్డి, ఆకినపల్లి బిక్షపతి, కెత్తే విజేందర్, దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాలసాని రమేష్, బొల్లం రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పుల్లూరి శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, చెరుపెల్లి రామచంద్రం, విష్ణుదాసు వంశీధరావు, నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య, కొండ తిరుపతి, పల్లె సమ్మిరెడ్డి, అశోక్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం





**- అమరవీరుల త్యాగాలు మరువలేనివి**

**- ఆరోగ్యం మండలం గా తీర్చిదిద్దేలా అడుగులు వేద్దాం**

**సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్**

కమలాపూర్ జూన్ 02 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం అని దానికి ప్రొఫెసర్ జయశంకర్ తన రచనలతో, పుస్తకాలతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు ఆత్మబలిదానం చేసుకున్నారని వారి త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. తెలంగాణలో వైద్యరంగం ఒక భాగంగా ఉంటుందని ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి ఆత్మలు శాంతించేలా కమలాపూర్ మండలాన్ని ఆరోగ్య మండలంగా తీర్చిదిద్దేలా మన వంతు కృషి చేద్దామన్నారు. గతంలో ఫీవర్ సీజన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ఇప్పుడు కూడా స్టాఫ్ అందరు సిద్ధంగా ఉండాలన్నారు. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయని,తెలంగాణలో కూడా కేసులు నమోదు అవుతున్న తరుణంలో ఆసుపత్రి కి వచ్చే రోగులకు తగు జాగ్రత్తలు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. అనంతరం ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుతున్న సందర్భంగా శానిటేషన్ సిబ్బంది కి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు సిహెచ్సి ఆర్ఎంఒ డాక్టర్ వరుణ్ కుమార్,వైద్యులు రమ్య, వరుణ్ మాధవ్,రవి, భాను చందర్ సిహెచ్సి, పీహెచ్సీ స్టాఫ్ పాల్గొన్నారు.